ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి

పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -73 పేజీలు - 08 వెల - 06/-

బుధవారం 25 జూన్ 2025



# ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య ముగిసిన యుద్ధం

**కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారం**

**కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

న్యూయార్క్, **జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)**ఇరాన్-ఇజ్రాయెల్‌యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. మిగతా 2లో...

# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు



**దీనిపై దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి**

**తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం**

**తెలంగాణ అనేక ప్రాజెక్టులు కడుతున్న అడ్డుకోవడం లేదు**

**కేబినేట్‌లో సిఎం చంద్రబాబు వెల్లడి**

అమరావతి, **జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)** పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణ వాళ్ల అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు.

మిగతాది 2లో...



# సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు




# అమరావతిలో మరో 44వేల ఎకరాల సేకరణ

- మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు, 4687 మినీ అంగన్వాడీల అప్‌గ్రేడ్‌కు ఆమోదం
- కాగ్నిజెంట్ సంస్థ ఏర్పాటుకు విశాఖలో భూమి, రూ.1582 కోట్ల పెట్టుబడులకు ఓకే
- టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం
- పొగాకు కొనుగోలుకు రూ.273 కోట్లు, వచ్చే ఏడాది క్రాప్ హాలిడే
- స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు
- కేబినేట్‌లో పలు నిర్ణయాలు..వెల్లడించిన మంత్రి పార్థసారథి




# ఐఏఎస్ ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట..

**ఏపీ నుంచి మళ్లీ తెలంగాణకు**

**నాలుగు నెలల క్రితం డీఓపీటీ ఉత్తర్వులతో ఏపీకి బదిలీ**

**ఆమ్రపాలి విజ్ఞప్తికి అనుకూలంగా క్యాట్ తీర్పు**



**అమరావతి జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)**

ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ కేడర్ నుండి తిరిగి తెలంగాణ కేడర్‌కు కేటాయిస్తూ క్యాట్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామంతో ఆమె త్వరలోనే తెలంగాణ ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ) జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమ్రపాలి దాదాపు నాలుగు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు వెళ్లారు. అయితే, దీనిని సవాల్ చేస్తూ, తనను తెలంగాణకు కేటాయించాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన క్యాట్, ఇరుపక్షాల వాదనలు విన్నది. అనంతరం, ఆమ్రపాలి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ ఆమెకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.



# రైతును రాజు చేయడమే మా లక్ష్యం

**రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం**

- వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం
- 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ
- కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే
- బనకచర్లకు తలూపిందే కెసిఆర్...దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి

హైదరాబాద్, **జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)** :రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. మిగతాది 2లో...

# 'రాహుల్ రహస్య విదేశీ యాత్ర'...

**బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం**

**మేనకోడలి గ్రాడ్యుయేషన్ కోసమే వెళ్లారని కాంగ్రెస్ స్పష్టీకరణ**

**రాహుల్ తరచూ విదేశీ పర్యటనలపై బీజేపీ ఐటీ చీఫ్ మాలవీయ విమర్శ**

బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల తీరును తప్పుబడుతూ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. "రాహుల్ గాంధీ గత వారమే ఓ రహస్య విదేశీ పర్యటన ముగించుకువచ్చారు. ఇప్పుడు మళ్లీ మరో అజ్ఞాత ప్రదేశానికి విదేశాలకు వెళ్లారు" అని మాలవీయ తన పోస్ట్‌లో ఆరోపించారు. మిగతాది 2లో...



# జగన్ కారణంగానే సింగయ్య మృతి

**వీడియో నిజాలను తప్పుపట్టడం దారుణం**

**కాంగ్రెస్ బలోపేతం అందరికీ అవసరం**

**జిల్లా పర్యటనలో పిసిసి చీఫ్ షర్మిల**



# రాజధాని అమరావతిలో మరో 44వేల ఎకరాల సేకరణ

**అమరావతి, జూన్ 24(రిపబ్లిక్ న్యూస్):** రాజధాని రెండో విడత భూసేకరణను కేబినెట్ ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.. కీలక నిర్ణయాలకు ఆమోముద్ర వేశారు.. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత.. మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.. ఈ ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు జరిగాయి.. కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నాం.. ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ప్రకారం మరో విడత భూ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. విద్యా సంస్థలు.. ఆస్పత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం.. ల్యాండ్ పూలింగ్ జరుగుతుందన్నారు.. 2015లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగింది.. అసైన్‌మెంట్, భూముల విషయంలో స్థానిక అధికారులతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం.. ఆధార్, పాస్‌పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుంది.. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నాం అన్నారు.. అమరావతిలో జీఏడీ టవర్.. హెచ్‌వోడీ టవర్.. ఎన్సీసీ షాపూర్‌జీ పల్లంజీకి, ఎల్ అండ్ టీకి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు..

ఇక, మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. భవన నిర్మాణంలో ఉన్న సమస్యలకు పరిష్కారం కోసం మున్సిపల్ నిబంధనల సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గండికోట ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. కరోన వల్ల నిర్మాణ సంస్థల పనులు నిలిచి పోయాయి.. కరోన వల్ల వ్యాపారం దెబ్బ తిన్న కాంట్రాక్టర్లకు పనులకు సంబంధించిన టెండర్లలో ప్రాధాన్యత ఇచ్చేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను సూచించారని తెలిపారు. . ఇక, బనకచర్ల ప్రాజెక్ట్ కు సంబంధించి చర్చ జరిగింది. రెండు రాష్ట్రాలకు నష్టం జరగకుండా వృథాగా పోయే నీటిని రెండు రాష్ట్రాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని సీఎం ఆలోచన. ఎవరికి నష్టం చెయ్యాలని. హక్కులు తీసుకోవాలని ఆలోచన లేదని స్పష్టం చేశారు.. అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు సీఎం సూచన చేశారు.. విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక శాఖకు బాధ్యతలు అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో స్టార్ హోటల్ నిర్మాణానికి ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు కేబినెట్



ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశిరచారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా ఏపీనేనని గుర్తుచేశారు. ప్రజలకు ఈ విషయం మాత్రం ఎందుకు చెప్పుకోలేక పోతున్నామని నేతలను అడిగారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్‌పై నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బిల్డింగ్ రూల్స్‌ను మరింత సరళతరం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గుజరాత్‌లో మాదిరిగా బిల్డింగ్ రూల్స్‌ను సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాజధాని అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి వెంటనే ఎ÷-లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశర చేశారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది.' అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశిరచారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

-----

# ముగిసిన యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్ విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఇరాన్ ,ఇజ్రాయెల్ యుద్ధం
ముగిసిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

## సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు

ఇటీవల వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి చెందినట్టు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల ఆధారంగానే పోలీసులు ఈ కేసులో సెక్షన్లు మార్చి వైసీపీ అధినేత జగన్ ను కూడా నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో జగన్ ను ఏ2గా పేర్కొన్న పోలీసులు... తాజాగా ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు పోలీసులు నోటీసులతో తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యలయానికి వెళ్లారు. అక్కడ వైసీపీ కార్యాలయ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు అందించారు. అంతేకాదు, సింగయ్య మృతికి కారణమైనదిగా భావిస్తున్న ఫార్చ్యూనర్ (%ూా 40 ఐు% 2349) వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

## 'రాహుల్ రహస్య విదేశీ యాత్ర'...

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేత, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ దుమారానికి దారితీసింది. ఆయన ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని, తన మేనకోడలి గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ మంగళవారం వెల్లడించింది. అయితే, రాహుల్ గాంధీ తరచూ విదేశాలకు వెళ్లడంపై, ఆ వివరాలు గోప్యంగా ఉంచడంపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ పరిణామంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది.
బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల తీరును తప్పుబడుతూ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. "రాహుల్ గాంధీ గత వారమే ఓ రహస్య విదేశీ పర్యటన ముగించుకువచ్చారు. ఇప్పుడు మళ్లీ మరో అజ్ఞాత ప్రదేశానికి విదేశాలకు వెళ్లారు" అని మాలవీయ తన పోస్ట్‌లో ఆరోపించారు. "ఈ తరచూ అదృశ్యమవ్వడాలు ఎందుకు? దేశానికి దూరంగా ఆయనను అంతగా ఆకర్షిస్తున్న విషయం ఏమిటి? లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా, భారత ప్రజలకు ఆయన ఈ విషయాలపై సమాధానం చెప్పి తీరాలి" అని అమిత్ మాలవీయ డిమాండ్ చేశారు.

## జగన్ కారణంగానే సింగయ్య మృతి

నెల్లూరు, **జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)**
మాజీ సీఎం జగన్ పర్యటనలో సింగయ్య మృతి చెందడం దారుణమని, దీనికి జగన్ బాధ్యత వహించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.. జగన్ సైడ్ బోర్డు మీద నిలబడి ప్రయాణం చేయడమే తప్పని... జగన్ షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే సంఘటన జరిగిందన్నారు. ఫేక్ వీడియో అనడం దురదృష్టకరమన్నారు. జిల్లాలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆకుతోట గిరిజనకాలనీ నుంచి ఇందిరా భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు షర్మిల. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం అందరికీ అవసరమన్నారు. జగన్ ప్రతీ విషయంలోనూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.

# రైతును రాజు చేయడమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్లల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని



గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ. 21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం.
శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా? అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా? ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు. రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.



# విద్యా హక్కుచట్టం-2009 ఉల్లంఘించిన కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### విద్యా సంస్థల యాజమాన్యాలు,విద్యార్థుల పేరెంట్స్,అధికారులతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించాలి








**కర్నూలు ప్రతినిధి జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)**
సెక్షన్ 12 (1) C విద్యా హక్కు చట్టం-2009 ఉల్లంఘించిన కార్పొరేట్,ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్ టీఈ పేరెంట్స్ ధర్నా నిర్వహించారు.అనంతరం ప్రజా పరిష్కార వేదికలో డిఆర్ఓకి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆర్ టిఈ పేరెంట్స్ కమిటీ నాయకులు నగే ష్,మద్దతు తెలిపిన ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయిఉదయ్,రాయలసీమ ఉద్యర్థి సంఘం నాయకులు కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం అడ్మిషన్లు పొందిన విద్యార్థుల నుండి డబ్బులు వ సూలు చేస్తున్న కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కుచట్టం 2009 ప్రకారం ప్రతి అన్ఎయిడెడ్,ప్రవేట్ పాఠశాలలలో 25శాతం సీట్లు ఉచిత నిర్బంధ విద్యా అందించడానికి ప్రభుత్వం చట్టం చేసి అమలు చేస్తూ ఉంటే, చదివించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న మేము దరఖాస్తు చేసుకోవడం ద్వారా మా పిల్లలకు విద్యా హక్కుచట్టం ద్వారా సీట్లు వచ్చాయి.కానీ గత సంవత్సరం కొన్ని పాఠశా లలు విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేశాయి.2025-2026 విద్యా సంవత్సరం వం దలాది పాఠశాలలు అడ్మిషన్లను నిరాకరించడం,విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయ డం జరుగుతుందని అన్నారు.విద్యా హక్కు చట్టం-2009నీ ఉల్లంఘించిన పాఠశాలల పై చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందినట్లు చెప్పారు.ఇప్పటికైనా వి ద్యా హక్కుచట్టం 2009 సెక్షన్ 12 (1) C ప్రకారం అడ్మిషన్లు పొందిన విద్యార్థుల నుం డి డబ్బులు వసూలు చేస్తున్న కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవా లని,అలాగే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ,విద్యార్థుల తల్లిదండ్రులు,అధికారులతో క లిపి ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ టిఈ పేరెంట్స్ లక్ష్మణ్,శివ, రమేష్, శిరీష,మధు, జక్రియ, హుస్సేన్ పీర,విశ్వనాథ్, పండు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ దిక్కులేని పిల్లలకు ఆధార్ కార్డులు కలిగి ఉండాలి





**కర్నూలు ప్రతినిధి జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మంగళవారం కర్నూలు జిల్లా న్యాయ సేవాసదన్ నందు గవర్నమెంట్ లైన్ డిపార్ట్మెంట్ల లతో ఏర్పాటు చేసిన సాథి కమిటీ తో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దిక్కులేని/అనాధ పిల్లలను గుర్తించడంపై సమీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సాథి కమిటీ ఉమ్మడి జిల్లా ల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి 125 మంది ఆధార్ కార్డ్స్ లేని పిల్లలను గుర్తించడం జరిగిందని జడ్జి తెలిపారు. వీరందరికి ఈ నెల 26 తరువాత నుంచి ప్రత్యేక ఆధార్ సెంటర్ లని ఏర్పాటు చేసి లైన్ డిపార్ట్మెంట్ ల సహకారం తో ఆధార్ కార్డ్స్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కమిటీ దిక్కులేని పిల్లలను గుర్తించి ఆధార్ కార్డులను ఇప్పించడంతో పాటు వివిధ గవర్నమెంట్ పథకాలతో అనుసంధానం చేసి విద్య మరియు గవర్నమెంట్ పథకాలన్నీ వర్తింప చేసేలా కృషి చేస్తాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క అనాధ దిక్కులేని పిల్లలకు ఆధార్ కార్డులు కలిగి ఉండేలా ఈ డిపార్ట్మెంట్లన్నీ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఎవరికైనా అనాధ పిల్లలు కనిపించిన 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. సమావేశంలో ఐసిడిఎస్ కర్నూలు మరియు నంద్యాల పిడి నిర్మల, లీలావతి, నంద్యాల అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శారద బాయి, కర్నూలు తహసీల్దార్ ఇంద్రాణి, ప్యానల్ లాయర్ వెంకటేశ్వర్లు మరియు ప్యారా లీగల్ వాలెంటీర్స్ రాయపాటి శ్రీనివాసులు,సుధారాణి, హేమంత్ మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పశు పోషణ మరియు వాటి వ్యాధి నివారణ అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్త ఐ సి ఎ ఆర్ - ఎన్ ఐ ఏ ఎన్ పి డైరెక్టర్ ఆర్త బంధు సాహు





**బైరెడ్డి పల్లి మండల ప్రతినిధి 24 జూన్,రిపబ్లిక్ న్యూస్!**
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అనిమల్ న్యూట్రిషన్ అండ్ ఫిజియాలజీ బెంగళూరు మరియు గో సేవా ట్రస్ట్ వీకోట వారి ఆధ్వర్యంలో పశుపోషణ పాల దిగుబడి మరియు వాటి వ్యాధి నివారణ అవగాహన సదస్సులో ప్రముఖ శాస్త్రవేత్త ఎన్ ఐ ఏ ఎన్ పి డైరెక్టర్ ఆర్తబంధు సాహు మాట్లాడుతూ పశుపోషణ అనేది జంతువులను పెంచి వాటి సంరక్షించి వాటి నుండి ఉత్పత్తిని పొందడం మరియు పశుపోషణలో జంతువుల ఆరోగ్యం, ఆహారం, నీరు, వాటికి కావలసిన వసతి మరియు వాటి పరిశుభ్రత ముఖ్యమైనవి, పశుపోషణ పద్ధతుల పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడిని పొందవచ్చు అన్నారు. పలమనేరు పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్త డాక్టర్ పి అరుణ మాట్లాడుతూ పశుపోషణ పాల దిగుబడి మరియు వాటి ఆహారపు అలవాట్లు,పశువుల పెంపకం గొర్రెల పెంపకం వ్యవసాయం వాటి పోషణ, మరియు దాణా ఖర్చులు ఏ విధంగా తగ్గించుకోవాలి పప్పు జాతికి సంబంధించిన ఉలవ పొట్టు, మినప పొట్టు మొదలైనవి పశుగ్రాసంతో పాటు పశువులకు కావాల్సిన పోషకాలు అందిచడం ద్వారా అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. డాక్టర్ భారతి మాట్లాడుతూ దేశవాళి ఆవులైన పుంగనూరు జాతి పశువులు వాటి పెంపకం మరియు నెల్లూరు జాతి జోడి గొర్రెల పెంపకం గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాస్త్రవేత్తలు డాక్టర్ ఆరంగస్వామి డాక్టర్ భారతి బైరెడ్డిపల్లి బహుజన నాయకులు బి ఓ సుబ్రహ్మణ్యం, మురళి స్వామి, సి నాగరాజు, ఎం సుబ్రహ్మణ్యం, కే బాబు,టీ రెడ్డప్ప మరియు మండల రైతులు పాల్గొన్నారు

# ఏపీకే ఫైల్స్ లింకులను ఎవరూ కూడా క్లిక్ చేయకూడదు. డౌన్ లోడ్ చేయకూడదు

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**
ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని , గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింక్‌లు, డాక్యుమెంట్లు, ఏపీకే ఫైల్‌లు ఓపెన్ చేయవద్దని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తెలిపారు.
ఏపీకే ఫైల్స్ (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజ్ ఫైల్స్ ) ద్వారా ప్రజల ఫోన్‌లను హ్యాక్ చేసి, వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ డేటా, ఫోటోలు మరియు డాక్యుమెంట్లను దొంగలిస్తూ, ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారన్నారు.

**మోసం చేయు విధానం...**
నిందితులు , వాట్సాప్‌టెలిగ్రామ్, ఫేస్బుక్, మెసెంజర్ ఇంస్టాగ్రామ్ లేదా ఎస్ ఎం ఎస్ ల ద్వారా ఒక లింక్ పంపుతారు.డెలివరీ బాయ్ రీఫండ్ లింక్ డిజిటల్ కేవైసీ, ఎస్బిఐ రివర్స్, ఫ్రీ గిఫ్ట్. అర్జెంట్ డాక్యుమెంట్, ఈ చలానా, పీఎం కిసాన్ వంటి పేర్లు గల లింక్‌తో వినియోగదారులను ఆకర్షిస్తారు.ఆ లింక్ ద్వారా ఏపీకె ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది. వినియోగదారుడు దాన్ని యాప్ అనుకుని ఇన్‌స్టాల్ చేస్తాడు.యాప్ అనుమతులు అడుగుతుంది ఎస్ఎంఎస్ కాంటాక్ట్స్, కాల్ లాగ్స్, స్టోరేజ్ నోటిఫికేషన్ మొదలగుఈ అనుమతులతో నేరగాళ్లు మీ ఫోన్‌ను పూర్తిగా నియంత్రించగలుగుతారు.ఫోన్‌లోని ఓటిపి లు, బ్యాంక్ ఖాతా వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డ్ సమాచారం నేరుగా నిందితులకు అందుతుంది.
కొన్నిసార్లు యూపీఐ యాప్‌లను కూడా నేరుగా యాక్సెస్ చేసి ఖాతాల్లోని డబ్బును దొంగిలిస్తారు.అదనంగా, కొన్ని సందర్భాల్లో ఫోన్ కెమెరా, మైక్ యాక్సెస్ చేసి వ్యక్తిగత వీడియోలు, ఆడియోలు సేకరించి బ్లాక్‌మెయిల్‌కు కూడా ప్రయత్నిస్తున్నారు.

**అమాయకులే లక్ష్యం.**
అంగవైకల్యం ఉన్నవారు, వృద్ధులు,ఆన్‌లైన్ షాపింగ్ చేసే వినియోగదారులు,రైతులు నిరుద్యోగులు, విద్యార్థులు
జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు సూచనలు చేశారు. జాగ్రత్తలు పాటించండి. ప్లే స్టోర్ తప్ప మరో వేదికల నుంచి ఏ యాప్ ను డౌన్లోడ్ చేయకండి. గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింక్‌లు, డాక్యుమెంట్లు, ఏపీకే ఫైల్‌లు ఓపెన్ చేయవద్దు.ఫోన్‌లోని ప్రతి యాప్‌కు ఇచ్చే పర్మిషన్ ను అప్రమత్తంగా పరిశీలించండి.బ్యాంక్ అకౌంట్, యూపీఐ, కార్డు వివరాలను ఎవరితోనూ పంచుకోకండి.
మీరు ఫోన్‌లో అనుమానాస్పద యాప్ ఇన్‌స్టాల్ చేసినట్లయితే వెంటనే ఆ యాప్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేయండి.మొబైల్‌ను రీసెట్ చేసి, ట్రస్ట్ చేసిన యాప్‌లను మాత్రమే తిరిగి ఇన్‌స్టాల్ చేయండి.
ఫోన్‌లో భద్రతా యాప్ (యాంటీవైరస్ ఆంటీ మాల్వార్ ను) ఉపయోగించండి. బ్యాంకింగ్ అప్లికేషన్లలో బయోమెట్రి ఫ్యాక్టర్ అటెన్షన్ వాడండి.
తక్షణం 1930 నంబర్‌కు కాల్ చేయండి ( నేషనల్ సైబర్ హెల్ప్ లైన్)%www.cybercrime.gov.in %వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి
మీ దగ్గరలో గల పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయండి.ప్రజలందరూ సైబర్ నేరాల పై అవగాహనతో ఉండాలి. నేటి మోసాలు ఆధునిక పద్ధతుల్లో జరుగుతున్నాయి. వాటిని గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలి.ఎవరూ మోసపోకండి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండండి
సైబర్ భద్రత జాగ్రత్తలు పాటించండి మోసాల నుంచి దూరంగా ఉండండి.ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేసినట్లయితే వెంటనే మీ వాట్సాప్ ను కూడా సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేస్తారు.మీరు ఏపీకే ఫైల్ లింకు ను క్లిక్ చేసిన వెంటనే ఆ లింకు మీరు ఉన్న అన్ని గ్రూప్స్ లలో కూడా ఫార్వర్డ్ అవుతుంది. ఏపీకే ఫైల్స్ లింకులను క్లిక్ చేయకూడదని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఓర్వకల్లు ఎయిర్పోర్టులో లో ఘన స్వాగతం





**ఓర్వకల్లు ప్రతినిధి(రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**ఓర్వకల్లు లోని ఎయిర్పోర్ట్ కు 23 సోమవారం నాడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాయచూరు ప్రోగ్రాం కు ఓర్వకల్లు ఎయిర్పోర్టులో దిగడం జరిగింది వారికి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికిన కర్నూలుజిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా,బి, నవ్య, అడిషనల్ ఎస్పి హుస్సేన్ పీరా, డీఎస్పీ బాబు ప్రసాద్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఎమ్మార్వో విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# వేంపెంట గ్రామ టిడిపి కార్యకర్త సుంకేసుల.నాగరాజు పార్థివ దేహానికి నివాళులు

### 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు







**పాములపాడు జూన్ 24 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త సుంకేసుల.నాగరాజు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని, మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ, సింగపూరు తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరపున టిడిపి గ్రామ నాయకులు 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని ఓదార్చి,ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్, సుబ్బారావు, వేమారెడ్డి, రాజేష్, బోనపల్లె. వినయ్,రత్నాకర్, ప్రసాద్, రాముడు, ప్రసన్న, సురేష్, శ్రీను, వెంకటరమణ, అయ్యన్న,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్



విలేకరులతో మాట్లాడుతున్న తహసిల్దార్ పద్మావతి

**బండి ఆత్మకూరు,జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం పంపిణీలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో వృద్ధులు, వికలాంగులకు ఇళ్ల వద్దనే రేషన్ బియ్యం పంపిణీ చేస్తామని తహసిల్దార్ పద్మావతి తెలిపారు. ఇందులో భాగంగా ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన వ్యాధిగ్రస్తులకు ఈనెల 26 నుంచి 30 వ తారీఖులోపు వారి ఇళ్ల వద్దకే రేషన్ బియ్యం అందించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయా గ్రామాల వీఆర్వోలతోపాటు రేషన్ డీలర్లు గడువులోగా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా వారికి రేషన్ బియ్యం అందించాలని ఆమె ఆదేశించారు. ఈ అవకాశాన్ని వికలాంగులు వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# దేవినేని ఉమా మహేశ్వరరావుపై తప్పుడు వార్తలు వ్రాసిన ఛానెల్ వారికి శిక్ష విధించాలి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీమంత్రి వర్యులు గౌరవనీయులు దేవినేని ఉమా మహేశ్వరరావుపైఏ ఆధారాలు లేకుండా, తప్పుడు వార్త వ్రాసి ఉమా వ్యక్తిత్వాన్ని కించపరచాలని, ANY news ఛానల్ తప్పుడు ప్రచారం చేసింది క్షనుక, ANY news ఛానల్ పై కేసుపెట్టి,రిజిస్టర్ చేసి శిక్షించాలని నందిగామ పోలీస్ స్టేషన్లో ఈ రోజు అనగా 24.6.2025 తేదీన అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం తరుపున ఎన్టీఆర్ ఫాన్స్ అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు రిపోర్టు ఇవ్వటం జరిగింద. సాంబశివరావు తో పాటు ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు టీడీపీ కార్యకర్తలు కలసి స్టేషన్ వద్దకు వెళ్లారు.

# 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు మరియు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ....



**కర్నూలు ప్రతినిది**
**. (రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**
కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో భాగంగా జూన్ 26 నుండి 30వ తేదీ వరకు 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ రేషన్ అర్హత కలిగిన ప్రతి వృద్ధులకు వికలాంగులకు పంపిణీ చేస్తారని కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు అన్నారు ఈరోజు వీఆర్వోలు మరియు రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించడం జరిగింది వీఆర్వోలకు రేషన్ డీలర్లు రేషన్లు సవ్యంగా పంపిణీ చేయాలని ఎలాంటి అవకాశం తోకలు జరగకూడదు ఇవ్వకుండా సమన్వయంతో రేషన్ పంతులు జరగాలని రూరల్ తాసిల్దార్ సమావేశంలో అన్నారువృద్ధులకు వికలాంగులకు ఇచ్చే రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే కఠినమైన చర్యలు తప్పవని రూరల్ తాసిల్దార్ అన్నారు ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోపరుచుకోవాలని తాసిల్దారు అన్నారు

# సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు

**- జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ**

**పచ్చిరొట్ట ఎరువులతో నేల ఆరోగ్యం -ఎర్రగుంట్ల పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు సూచనలు**

**బండి ఆత్మకూరు, జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్):** - ప్రస్తుత ఆధునిక కాలంలో అన్నదాతలు అందుకు తగ్గట్టుగా వ్యవసాయంలో తీసుకువచ్చిన విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మరింత దిగుబడిని సాధించే విధంగా అధికారులు వారికి తగిన సూచనలు సలహాలు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామాలలో ఏఓ పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. ఆయనతో పాటు వ్యవసాయం అనుబంధ రంగమైన పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ అనూష పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించేందుకు రసాయన రహిత సేంద్రియ వ్యవసాయంతో దృష్టి దీంతో నాణ్యమైన దిగుబడి పొందడమే కాకుండా



రైతులకు సూచనలు ఇస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ

నేలలో కర్బన శాతం, సూక్ష్మ పోషకాలు అధికంగా పెరుగుతాయన్నారు. వీటివల్ల సేంద్రీయ ప్రకృతి వ్యవసాయం వరి నేలకు నత్రజని అందిస్తూ ప్రోటీన్స్ ఎక్కువగా ఉన్నందున పశువుల దానగా ఉపయోగపడుతుందన్నారు. అలాగే రైతులు మిశ్రమ పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. వరి సాగు చేసే నేలలో జీలుగా, పిల్లి పెసర, ఉలవలు వంటి పచ్చిరొట్ట పంటలు వేయడం వల్ల నేల ఆరోగ్యవంతంగా తయారవుతుందన్నారు. బండి ఆత్మకూరు మండలం పూర్తిగా వరి, మొక్కజొన్న పండించే ప్రాంతమన్నారు. అయితే ఫ్యాక్టరీలకు బయో డీజిల్ కొరకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో వరితోపాటు వరిగడ్డి, మొక్కజొన్న కాండం, ఇతర భాగాలు విక్రయించేందుకు రైతులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన సూచించారు. బండి ఆత్మకూరు గ్రామంలో 55 మందికి మట్టి నమూనాల సేకరించి వాటి వివరాలు రైతులకు అందజేశామని ఏవో తెలిపారు. భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకాన్ని చేపట్టాల్సిందిగా రైతులను కోరారు. వ్యవసాయ భూములు కౌలు చేసుకునే రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి నుండి కౌలు గుర్తింపు హక్కు పత్రం పొందాలని ఆయన రైతులకు వివరించారు. పశువు గణన సర్వే జరుగుతుందని వెటర్నరీ డాక్టరు అనూష తెలిపారు. పాడి రైతులు మినీ గోకులం షెడ్డు నిర్మాణం కొరకు దరఖాస్తు పెట్టుకోవాలని తెలియజేశారు. ఇందులో భాగంగా కౌలు రైతులకు కౌలు గుర్తింపు హక్కు పత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పంపిణీ చేశారు. అనంతరం ఎర్రగుంట్ల గ్రామం నందు మొక్కజొన్న పైరును పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి హిమబిందు, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అశోక్, సక్రు నాయక్, ఆసియా పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువులా దూసుకువచ్చిన లారీ

**వాహనాలపై దూసుకు పోవడంతో ముగ్గురు మృతి**



అనకాపల్లి,మృత్యువులా దూసుకువచ్చిన ఓ లారీ ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. ఈ ప్రమాదంలో 16 మందికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ జాతీయ రహదారిపై లంకెలపాలెం కూడలి వద్ద సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం స్థానికులు, వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. కూడలి వద్ద సిగ్నల్ పడడంతో వాహనాలు ఆగి ఉన్న సమయంలో గాజువాక నుంచి అనకాపల్లి వైపు ఓ లారీ అమితవేగంతో వచ్చి ముందు ఆగి ఉన్న మూడు కార్లు, 10 వరకు ద్విచక్రవాహనాలను ఢీకొడుతూ దూసుకుపోయింది. అదే సమయంలో పరవాడ వైపు వెళ్తున్న కంటెయినర్ లారీని ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో అనకాపల్లి మండలం రేబాకకు చెందిన పచ్చికూర గాంధీ (52), అనకాపల్లిలోని రింగురోడ్డు ప్రాంతానికి చెందిన కొణతాల అచ్చయ్యనాయుడు (55), విశాఖపట్నం జిల్లా అగనంపూడికి చెందిన యర్రప్పుడు (30) మృతిచెందారు. గాయపడిన ఏడుగురు అనకాపల్లి ఆసుపత్రిలో, మరో తొమ్మిదిమంది అగనంపూడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**ఓర్వకల్లు ప్రతినిధి(రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**
ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామం లో నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి డిప్యూటీ ఫోర్ లీడర్ నిరంతరం ప్రజాసేవలో అలుపెరగని ప్రజా వైద్యురాలు ఎంపీ డాక్టర్ శబరి జూన్ 24 తారీకు సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీ ఆదేశాల మేరకు అమీలియా హాస్పిటల్ ఎండి లక్ష్మ ప్రసాద్ సహాయ సహకారంతో, కర్నూలు జిల్లా నారా లోకేష్ యువసేన ఫౌండేషన్ అధ్యక్షులు కురువ కల్లె శివ, నారాయణ సలహాలు సూచనలతో పాణ్యం నియోజకవర్గ ఓర్వకల్లు మండలంలోని ఉయ్యాలవాడ గ్రామాన్ని నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి దత్తత తీసుకోవడం జరిగినది దత్తత గ్రామమైనటువంటి 24 ఈరోజు ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వియ్యాలవాడ గ్రామంలోని ,బి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రజానీకం వారి యొక్క ఆరోగ్యం విషయాలలో ఇక్కడికి వచ్చి హాస్పిటల్స్ సిబ్బంది వారితో బీపీ షుగర్ బీపీలు టెస్టులు హార్ట్ టెస్టులు మోకాళ్ళ నొప్పులు కీళ్ల నొప్పులు మొదలైన అన్ని సమస్యలకు చూసినట్లు ఇంజక్షన్లు టాబ్లెట్లు ఇప్పించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన, మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణుడు అలాగే 57 ఎస్సీ ఉపకులాల జాతీయ అధ్యక్షులు, సిజి శివయ్య, కేతవరం పరమేష్ కల్లూరు అజ్మీత్ మరియు గ్రామ ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగినది





# జర్నలిస్ట్ లను క్రీడలలో భాగస్వామ్యం చేయాలన్నదే జేశాప్ లక్ష్యం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్**
**ఏకగ్రీవంగా జిల్లా కమిటీ ఎంపిక**
**అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా కోనంకి రవితేజ**



**అనంతపురం క్రీడలు,జూన్ 24 ( రిపబ్లిక్ న్యూస్ )**
జర్నలిస్ట్ లను క్రీడలలో భాగస్వామ్యం చేయాలన్నదే జేశాప్ లక్ష్యమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా జేశాప్ (జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ )మహాసభను మంగళవారం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా ఇంచార్జ్,రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం, సత్యసాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా రేపటి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులుగా కొనంకి రవితేజ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్.చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శివ ప్రసాద్ అనంతపురం, కేశవ నాయుడు,కోశాధికారిగా ఏళ్ల సాయి కుమార్, కార్యదర్శులు గా కుల్లాయప్ప,జాయింట్ సెక్రటరీ శివ,రవి,విజయ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గుత్తి నాగేంద్ర,ఈసీ మెంబర్లుగా సుధీర్ ,దాదు,కేశవ,ఉపేంద్ర, రవీంద్ర లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగాజేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి లు మాట్లాడుతూ 2011 వైజాగ్ లో జేశాప్ ప్రారంభం అయినదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాలలో జేశాప్ కమిటీ లు ఏర్పాటు చేసి క్రీడా జర్నలిస్ట్ లను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు వైజాగ్, కాకినాడ,అనంతపురం, గుంటూరు విజయవాడలలో రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నిలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడికి గురి అయ్యే జర్నలిస్ట్ లకు ఉపశమనం కలిగించేందుకు జేశాప్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. జిల్లా అధ్యక్షులు కొనంకి రవితేజ



మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ లను జేశాప్ లో భాగస్వామ్యం చేసి వారి ఆసక్తి మేరకు ఆయా క్రీడలలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం, జూన్ 24 ( రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లాలో ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 526 ఎస్ డబ్ల్యూ పి సి షెడ్లు ఉండగా, అందులో 522 షెడ్లు పని చేస్తుండగా, మిగిలిన 4 షెడ్లు పని చేయడం లేదని, వాటిని కూడా పూర్తిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ డబ్ల్యూ పి సి షెడ్లు లేని గ్రామ పంచాయతీలలో వాటిని ఏర్పాటు చేయాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు ,గ్రీన్ గార్డ్స్ కి పేమెంట్ పూర్తిగా చెల్లించాలన్నారు.



మొత్తం ఎస్ డబ్ల్యూ పి సి షెడ్లలో ఇంకా 72 చోట్ల విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, 10 చోట్ల వాటర్ కనెక్షన్లు అందించడం, రోడ్డు కనెక్టివిటీ 8 చోట్ల పెండింగ్ ఉందని, వీలైనంత త్వరగా వాటిని కల్పించాలని ఆదేశించారు. ఆయా షెడ్లలో గార్బేజ్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు, వర్మీ బెడ్డింగ్, వర్మీ ప్రొడక్షన్ పెండింగ్, వర్మీ అమ్మకాల పెండింగ్ లను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని, మండల, పట్టణ ప్రాంతాల్లో సిటిజన్ ఈకేవైసి, ఎన్పీసిఐ స్టాటస్ లకు సంబంధించిన పెండింగ్ వేగవంతంగా చేపట్టాలన్నారు. ఇనాక్టివ్ లబ్ధిదారులకు సంబంధించి స్కూల్ చిల్డ్రన్ – మదర్ ఎన్పీసిఐ రిపోర్ట్ పెండింగ్ ఉండరాదని, తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ ఈకేవైసీ పెండింగ్, తల్లి తొలగింపు, పిల్లల తొలగింపు ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కు సంబంధించి వంద శాతం అటెండెన్స్ నమోదయ్యేలా పురోగతి తీసుకురావాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్ సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రజాపతి బ్రహ్మకుమారి వారిచే మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**
మండలం పరిధిలోని లొద్ది పల్లె గ్రామంలో ప్రజాపిత బ్రాహ్మణ కుమారి ఈశ్వర విశ్వవిద్యాలయంలో ఓంశాంతి మాటేశ్వరి జగదాంబ సరస్వతి పుణ్య స్త్రీ తి సందర్భంగా బి,కే రాధాకృష్ణ అన్నయ్య ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా మాంటేశ్వరి అమ్మ వారికిపూలమాల వేసి సమర్పించుకున్నారు అనంతరం రాధాకృష్ణ అన్నయ్య మాట్లాడుతూ ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించే ఆర్థిక స్థితి నుంచి మంచి ఉన్నత స్థాయికి ఎదిగే వారి జీవితములో వెలుగు నింపుకోవాలన్న ఉద్దేశంతోనే ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని వారికి 90 రోజుల పాటు శిక్షణ ఇచ్చి నేర్పిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటే రామిరెడ్డి, రాజన్న, నరసింహారెడ్డి, బ్రాహ్మ కుమారి అక్కయ్యలు,అన్నయ్యలు, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సీడీపీఓలు పని తీరు మార్చుకోవాలి

**ఐసీడీఎస్ పీడీ నాగమణి**

**అనంతపురం జూన్,24 ( రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లాలో పని చేస్తున్న సీడీపీఓలు తమ పనితీరు మెరుగుపరచుకొని విధి నిర్వహణలో అంకితభావం, చిత్తశుద్ధితో పని చేసి కేటాయించిన లక్ష్య సాధనలో ముందు వరుసలో ఉండేందుకు ప్రయత్నించాలని ఐసీడీఎస్ పీడీ నాగమణి ఆదేశించారు. నగరంలోని ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలోని తన ఛాంబర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె సీడీపీఓలనుద్దేశించి మాట్లాడారు. మాతా, శిశు సంరక్షణకు కంకణ బద్ధులై పని చేయాలన్నారు. ఐసీడీఎస్ లక్ష్య సాధనలో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ



స్థానంలో నిలపాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములై మెరుగైన ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. కొందరు సీడీపీఓల పని తీరుపై కొంతకాలంగా అనేక రకాల ఆరోపణలు వస్తున్నాయని, ఇప్పటికైనా అటువంటి వారు మారకపోతే ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో తిష్టవేసుకు కూర్చుంటే కుదరదని, క్షేత్రస్థాయికి వెళ్లి కేటాయించిన లక్ష్యాలను సాధించే దిశగా చొరవ తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు ఇంటింటికి వెళ్లి గుర్తించాలని సూచించారు. ఆరేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని సూచించారు. డైరెక్టరేట్ కార్యాలయం నుంచి అందిన సమాచారం మేరకు ప్రతి నెలా 10న పీడీ కార్యాలయంలో సీడీపీఓల సమావేశం ఏర్పాటు చేసి, ఏ నెలకా నెల ప్రగతిపై సమీక్షిస్తామని ప్రకటించారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, ఈఓ ఖాజీ రఫీమున్నీసా, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతరిక్ష యాత్రకు ఎంపికైన తెలుగు అమ్మాయి

**పాలకొల్లు : జూన్,24 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన దంగేటి జాహ్నవి అంతరిక్షం లోకి వెళ్లే అరుదైన అవకాశాన్ని దక్కించుకుంది. 23 ఏళ్ల జాహ్నవి 2029లో స్పేస్లోకి వెళ్లేందుకు అర్హత సాధించారు. యునైటెడ్ స్టేట్స్ కు చెందిన టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ (%ూ×%) చేపట్టే టైటాన్ స్పేస్ మిషన్ కోసం ఓ వ్యోమగామిగా ఆమె ఎంపికయ్యారు. ఈ యాత్రలో భాగంగా జాహ్నవి అంతరిక్షంలో 5 గంటలపాటు ఉండనున్నారు. ఇందుకోసం ఆమెకు పలు దేశాల్లో ట్రైనింగ్ ఇస్తారు.



### జులై 30 వ తేదీన విజయవాడ రామవరపాడు లో జరిగే ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్

# 10వ జిల్లా మహాసభ జయప్రదం చేయాలి

### బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి పిల్లి నరసింహారావు పిలుపు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం నందిగామ సిఐటియు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, నిర్మాణ రంగ రక్షణ, నిరంతరం కోసం పనిచేస్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా పదవ మహాసభ జయప్రదం చేయాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లాలో లక్షలాది మంది భవన ఇతర నిర్మాణ కార్మికులు ఉన్నారని, గత ఐదు సంవత్సరాలుగా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆందోళన చేస్తున్నారని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగం కాకుండా కార్మికుల సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సంక్షోభంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులను కాపాడుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల వల్ల భవన నిర్మాణ కార్మిక రంగం తీవ్ర సంక్షేమంలో కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా కార్మికులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు పనిచేయకుండా మెమో నెం. 1214 ను ప్రభుత్వంవిడుదల చేసి కార్మికులకు సంక్షేమ పథకాలను నిరుపయోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి



పట్టించిందని దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు చేసిన పోరాటాల వల్ల టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎన్నికల్లో సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ, ఇంతవరకు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ భవన నిర్మాణ కార్మికులను పట్టించుకున్న పాపనపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు పని చేయించాలని నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గత సంవత్సర కాలం నుండి అధికారులను ఎమ్మెల్యేలను, మంత్రులను, ఉపముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకెళ్లినప్పటికీ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చిందన్నారు. ఈ లేబర్ కోడ్ వల్ల సంక్షేమ బోర్డు పూర్తిగా రద్దు అవుతుందని కార్మికులకు రక్షణ కూడా లేకుండా పోతుందని తెలిపారు. నిర్మాణ రంగంలో ఉన్న 36 రకాల వృత్తుల కార్మికులందరూ ఐక్యంగా పోరాడి సంక్షేమ బోర్డును కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 2025 జూన్ 3వ తేదీన రామవరప్పాడు లో జరిగే ఎన్టీఆర్ జిల్లా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ పదవ జిల్లా మహాసభ జయప్రదం చేయాలని కోరారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు వి ఉమామహేశ్వర రావు సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ శ్రీనివాస్ సిఐడి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ ఏ కమల తదితరులు హాజరవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బిల్డింగ్ వర్కర్ సీనియర్ ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్, చందర్లపాడు మండలం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తోట రామారావు, నందిగామ మండలం బిల్డింగ్ కార్యదర్శి షేక్ హస్సన్. తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్)** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్బంగా జనసేన నాయకులు మాట్లాడుతు జగ్గంపేట జనసేన ఇంచార్జి రమేష్ గారు తన సొంత ఖర్చులతో గత ఎన్నికల అన్నంతరం నుండి నిర్వీరామం గా కొనసాగిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాధపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరావు,గంధం శ్రీను,సత్తి సోమరాజు,అంకం ఓం,కనకరాజు, గండికోట శ్రీను, శ్రీమన్నారాయణ, ముత్యాల వెంకట రాజు, డ్రిల్ మాస్టారు ఇతరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సీనియర్ టీడీపీ నేతకు నివాళి

### భౌతికదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులలు అర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గడుపుడి వెంకటేశ్వర్లు రాత్రి 11 గంటల సమయంలో గుండెపోటుతో మరణించారు. మరణవార్త తెలుసుకొని, గండ్రాయి గ్రామంలో వారి నివాసంలో ఆయన భౌతికదేహంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి, ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి కొరారు సత్యనారాయణ ప్రసాద్.

# పేద విద్యార్థుల సంక్షేమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత

### యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ కు రూ.5 లక్షల విరాళం



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్)** ప్రతిభ కలిగి, ఆర్థిక సదుపాయం లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కూడదనే లక్ష్యంతో వారికి అండగా ఉండి, అన్ని విధాల ప్రోత్సహించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముందుకు వచ్చి తనవంతు సహాయం అందజేశారు.. వివరాల్లోకెళ్తే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ అనే సంస్థ ప్రతి యేటా దాత సహకారంతో పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లు అందజేయడంతో పాటు, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తుంది. పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా గత ఏడాదిగా ప్రతిభ కలిగిన విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయం చేస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను గత వారం యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి తమ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, పేద విద్యార్థులకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ కు రూ.5 లక్షల సహాయాన్ని ప్రకటించాగా, మంగళవారం యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఐదేళ్లుగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా తన సహకారం కొనసాగుతుందని తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు సహకారం అందజేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగడమూడి సత్యనారాయణ (రాజు),బాధం ఆనంద కుమార్,రాగాల ఉమామహేశ్వరరావు,కోన వెంకట్, కొండలరావు, వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శిగా పేకేటి శ్రీను



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్)** తుని నియోజకవర్గం,తొండంగి మండలం,తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా ఎంపికయిన పేకేటి శ్రీనుని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు,స్థానిక శాసన సభ్యురాలు యనమల దివ్య అభినందించారు.ఈ మేరకు మంగళవారం,తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ నుండి ఉత్తర్వులు అందుకున్నారు.గత అరాచక ప్రభుత్వం రాక్షస పాలన అంతమొ%శీ%దించడానికి,పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసినందుకు తగిన గుర్తింపు ఇవ్వడంతో శ్రీను సంతోషం వ్యక్తం చేశారు.ఈ పదవితో తన భాద్యత మరింత పెరిగిందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.తన మీద ఉన్న అపారమైన నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన స్థానిక శాసనసభ్యురాలు యనమల దివ్యకి,టీడీపీ సీనియర్ నాయకులు యనమల రాజేష్,పార్టీ మండల అధ్యక్షులు చొక్కా అప్పారావు,గొర్రెలు,మేకలు పెంపకదార్ల సహకార సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కొయ్యా కేశవ్,కొయ్యా శ్రీనుబాబు తదితర టీడీపీ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద జిల్లాలోని వివిధ ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్లు బ్యాంకు రుణాలు కల్పన లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకులు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కన్సల్టేటీవ్ కమిటీ, జిల్లా స్థాయి రుణాల లక్ష్య సాధన ప్రగతి సమీక్ష కమిటీ సమావేశాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో తొలుత కడపటి సమావేశంలో కమిటీలు చర్చించి సూచించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించి, అనంతరం 2025-26 సంవత్సర తొలి త్రైమాసంలో సాధించిన ప్రగతిపై చర్చించారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరలో జిల్లాలోని వివిధ రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వివిధ ఆర్థిక రంగాల వారిగా నిర్ధేశించుకున్న వార్షిక రుణ లక్ష్యాలను మించి రుణాలు కల్పించినందుకు బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. 2024-25 సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు 11,460 కోట్లు రుణాలు కల్పించే లక్ష్యానికి గాను, 13,770 కోట్లు రుణాలు కల్పించి 120.15 శాతం లక్ష్యాలను సాధించడం ముదావహమన్నారు. అలాగే ఎంఎస్ఎంఈ, ఇతర ప్రాధాన్యతా రంగాలకు 16370 కోట్లు రుణాలు అందించే లక్ష్యాన్ని మించి 18948 కోట్లు రుణాల కల్పన ద్వారా 115.74 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితో అన్ని రంగాలకు రుణాలు విరివిగా రుణాలు కల్పించి ఆర్థిక ప్రగతిలో జిల్లా మరింత ముందుకు సాగేందుకు సహకరించాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. అలాగే పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర పభుత్వాల అత్యంత ప్రాధాన్యతగా చేపట్టిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ల ఏర్పాటులో లబ్దిదారులకు రుణాల కల్పనలో బ్యాంకర్లు మరింత చొరవగా ముందుకు రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకూ ఈ ప్లాంట్ల ఏర్పాటుకు 2,262 ధరఖాస్తులు అందగా, 1,024 ప్లాంట్లకు బ్యాంకులు 20 కోట్ల 36 లక్షల మేరకు రుణాలు కల్పించాయన్నారు. సోలార్ యూనిట్లకు రుణాల కల్పన ప్రగతిని ప్రతీ వారం సమీక్షిస్తామని, తిరస్కరించే ధరఖాస్తులేవైనా ఉంటే అందుకు సవివరమైన కారణాలు తెలియజేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 10500 మంది మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డు జారీచేయగా, 8 వేల మంది రైతులు పంట రుణాల కొరకు బ్యాంకులకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వీరందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పూర్తి పరిమితి మేరకు రుణాలు కల్పించాలని బ్యాంకులను కలెక్టర్ కోరారు. అలాగే వ్యవసాయ డ్రోన్ల ప్రోత్సహిస్తూ వాటికి కూడా విరివిగా రుణాలు అందించాలన్నారు. స్వయం సహాయ బృందాలకు నిర్ధేశించిన లక్ష్యాలను మించి బ్యాంకు రుణాలు కల్పించాలని, వాటితో పాటు విద్య, హౌసింగ్ రుణాల స్థాయిని మరింత పెంచాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాల కల్పించి పశుపోషణ, మత్స్య రంగాలను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ఫైనాన్షిల్ సర్వీసెస్ శాఖ సూచనల కనుగుణంగా జూలై 1వ తేదీ నుండి 3 నెలల పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పియం జన్ ధన్ యోజన, పియం జీవన జ్యోతి, పియం సురక్ష యోజనలు, అటల్ పెన్షన్ యోజన తదితర ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందేలా ప్రత్యేక కాంపేయిన్ బ్యాంకర్లు నిర్వహించాలని కోరుతూ, ఇందుకు అవసరమైన సహకారాన్ని జిల్లా, మండల అధికారులు అందిస్తారని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్, అర్థిక అంశాలపై అవగాహనకు ఫైనాన్షియల్ లిట్రసీ కార్యక్రమాలను అన్ని బ్యాంకులు తప్పక నిర్వహించాలని, అర్హులైన వారందరూ పియంఈజిపి, స్టాండ్ అప్ ఇండియా, ముద్రా యోజనా, పియం ఎఫ్ఎంఈ, పియం స్వానిధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని కోరారు.

**2025-26 వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణః**

మంగళవారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహణ్ సగిలి 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఈ ప్రణాళికలో జిల్లాలోని వివిధ రంగాలకు ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం 26,409 కోట్లు రూపాయలు రుణాలు కల్పించాలని లక్ష్యం నిర్ధేశించి, ఆయా రంగాల వారిగా రుణ లక్ష్యాలు ఈ విధంగా పొందుపరిచారు:వ్యవసాయ రంగానికి పంటరుణాలు 7,535 కోట్లు (ఖరీఫ్-4446, రబీ-3089), టర్మ్ లోన్లు 4076 కోట్లు, అగ్రి ఇన్ఫ్రా, యాన్సిలరీ రుణాలు 2,131 కోట్లు, వెరసి మొత్తం 13,733 కోట్లు వార్షిక లక్ష్యం నిర్ధేశించారు.ఎంఎస్ఎంఈ రంగానికి 6,513 కోట్లు, విద్యా రుణాలు 86 కోట్లు, హౌసింగ్ రుణాలు 377 కోట్లు, ఇతర ప్రియారిటీ సెక్టార్లకు 271 కోట్లు, నాన్ ప్రియారిటీ సెక్టార్లకు 5,429 కోట్లు రుణాలు కల్పించేందుకు లక్ష్యం చేపట్టారు. ఈ సమావేశంలో ఎమెల్సీ కర్రి పద్మశ్రీ, కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిప్యూటీ రీజనల్ హెడ్ వి.కృష్ణమాచారి, ఎల్.డి.యం. సిహెచ్.ఎస్.వి.ప్రసాద్, రిజర్వుబ్యాంకు ఎల్డిఓ ఎ.రామకృష్ణ, నాబార్డు ఏజియం వై.సోమునాయుడు, డిఆర్డిఏ పిడి జి.శ్రీనివాసరావు, మెప్మా పిడి బి.ప్రియంవద, వ్యవసాయశాఖ జెడి ఎన్. విజయకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఐపిఆర్ఓ

### డిఐపిఆర్ఓగా కె.వి. రమణరావు పదవీ భాధ్యతలు స్వీకరణ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)** సమాచార పౌర సంబంధాల శాఖ ఎన్‌టిఆర్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె.వి. రమణారావుకు మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఏలూరు జిల్లా సచామార పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న కె.వి. రమణరావును ఎన్‌టిఆర్ జిల్లాకు బదిలీ చేస్తూ సమాచార డ్కెరెక్టర్ ఉత్వర్తులు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లా పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న యు. సురేంద్రనాథ్ నుండి సోమవారం కె.వి. రమణరావు పదవీ బాధ్యతలను తీసుకున్నారు. ప్రభుత్వ శాఖలలో అత్యంత కీలకమైన సమాచార పౌరసంబంధాల శాఖలో డిఐపిఆర్ఓగా సమర్థవంతంగా పని చేసి ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పించడంలోను అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు మధ్య సమన్వయం చేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కె.వి. రమణరావుకు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో డిఐపిఆర్ఓ వెంట డి పి ఆర్ ఓ ఎస్. వి. మోహన్ రావు, డివిజనల్ పిఆర్ఓ కె. రవి, ఏవీఎస్ వి.వి. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# శివ సాయి క్షేత్రం హైవేపై ప్రమాదం

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)** శివ సాయి క్షేత్రం హైవేపై రోడ్డ్ ప్రమాదం. హైవే కి చెందిన ట్రాక్టర్ రోడ్డుపై శివ సాయి క్షేత్రం హైవే పై రోడ్డ్ ప్రమాదం ట్రాక్టర్ ఆగి ఉండటంతో వెనుక నుండి ఢీకొన్న బైక్.

ఈ ఘటనలో బైక్ పై ప్రయాణం చేసే వ్యక్తి అక్కడికక్కడే మృతి మృతుడు కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామానికి చెందిన సమీర్ పాషా(20)గా సమాచారం. ఘటనా స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టి మృతదేహాన్ని నందిగామ మార్చురికి తరలించారు.



# సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో డిజిటల్ వాహనం ద్వారా ప్రజల్లో చైతన్యం









**అనంతపురం తాడిపత్రి, జూన్ 24 ( రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు మండలంలోని చుక్కలూరు గ్రామంలో సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా మంగళవారం సైబర్ మోసాలపై అవగాహన చేపట్టారు. డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై చైతన్యం చేశారు. నిరక్షరాస్యుల్లో సైతం సులువుగా అర్థమయ్యేలా డిజిటల్ వాహనాల ద్వారా వీడియోలు చూయించారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు,ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ , క్రిప్టో,స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, డెబిట్ ,క్రెడిట్ కార్డు ఫ్రాడ్, యు పి ఐ ఫ్రాడ్, పార్ట్ టైం జాబ్,టాస్క్ ,జాబ్ ఫ్రాడ్, ఏ పి కే లింక్ ,మెసేజీ ఫ్రాడ్, ఏ ఈ పి ఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయన్న వాటిపై సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ **www.cybercrime.gov.in** ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

**వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు**
జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసులు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. జాతీయ,రాష్ట్రీయ జిల్లా రహదారులు, జిల్లా కేంద్రం, మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో వాహనాల తనిఖీలు చేపట్టి రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు.గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో మీపై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు.

# పొగాకు కొనుగోలు చేయాలని కోరుతూ

# కలెక్టర్ ఆఫీసు ముందు రైతుల రాస్తారోకో

## రైతులకు పోలీసులకు మధ్య తోపులాట.

## జాయింట్ కలెక్టర్ హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమించిన రైతులు.





**నంద్యాల రూరల్, జూన్ 24, రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని పొగాకు వేసినటువంటి రైతాంగం గత రెండు నెలల నుండి ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రైవేటు కంపెనీలు రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నందువల్ల ఆగ్రహించిన రైతాంగం నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ రహదారి పై అడ్డంగాకూర్చొని రాస్తారోక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కంబగిరి రాముడు పోలీస్ సిబ్బంది తో రైతులకు ఆందోళన విరమించే ప్రయత్నం చేయగా జిల్లా కలెక్టర్ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే విషయమై హామీ ఇచ్చేవరకు, రైతులను మోసం చేస్తున్న పొగాకు కంపెనీల పైన కఠినమైన చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని రైతాంగం బిస్మించి కూర్చున్నారు. సీఐ కంభగిరి రాముడు జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి, రైతులందరిని జేసీ వద్దకు తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం తో ఆందోళన విరమించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రైతు సంఘాల నాయకులు రైతులతో పొగాకు కొనుగోలులో జరుగుతున్న లోపాలపై చర్చించి 3రోజుల లోపు ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ప్రైవేటు కంపెనీల విషయంపై స్పష్టత ఇచ్చి రైతులకు న్యాయం జరిగేలా చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన అధ్యక్షుడు టీ. రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్, ల సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు లు మాట్లాడుతూ ప్రైవేటు పొగాకు కంపెనీలు ఒప్పందం చేసుకున్న మేరకు కూడా కొనుగోలు చేయకపోవడం, 18 వేల రూపాయలు క్వింటాలకు ఇవ్వాల్సిన కంపెనీలు 7000 నుండి 10000 రూపాయలు లోపు ఇస్తూ రైతులను దోపిడీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు ఏమాత్రం పట్టించుకోకుండా, రైతుల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఓట్ల సందర్భంగా రైతులను గుర్తించే పార్టీలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్లపై కొచ్చి ఆందోళన చేస్తున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి గారు స్వయంగా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు చేస్తామని హామీ ఇవ్వడం ,మన జిల్లాకు వర్తింపక చేయకపోవడంచ రాయలసీమ ప్రాంత రైతాంగాన్ని మోసం చేయడమే అన్నారు. అదేవిధంగా దోపిడీ చేస్తున్న కంపెనీలపైన కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారో స్పష్టం చేయాల్సి ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నంద్యాల జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి జిల్లాలో రైతుల వద్ద ఉన్న అన్ని రకాల మొత్తం పొగాకును వెంటనే కొనుగోలు చెయ్యాలని, ప్రైవేటు కంపెనీల పైన ప్రభుత్వం ఒత్తిడి పెట్టి రైతులందరి పోవాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అట్లా జరగని పక్ష్యంలో భవిష్యత్తులో రైతాంగం భరించృతమైన పోరాటాలు చేస్తారని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి .సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా కార్యదర్శిపీ నరసింహుడు, కౌలు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మార్క్, సుధాకర్ తో పాటు సిఐటి నాయకులు లక్ష్మణ్ , జిల్లాలోని 16 మండలాల పొగాకు రైతులు , రైతు సంఘం నాయకులు అతి శుభ నరసయ్య, పుల్లారెడ్డి, నారాయణ, రామ్మోహన్, వీరన్న, రామకృష్ణ, బుజ్జన్న, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం మొదలు..సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# దోమల ఆంటీ లార్వా కై యాక్షన్ ప్లాన్స్..

## మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, - మున్సిపల్ చైర్మన్ మహబున్నిసా..



**నంద్యాల..జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో వర్షాకాలం మొదలైనందున ప్రజలు రోగాల బారిన పడకుండా మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మున్సిపల్ చైర్ పర్సన్ మహబున్నిసా, వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ పాంషా వలి, మున్సిపల్ కౌన్సిలర్లు, శానిటేషన్ అధికారుల ఆధ్వర్యంలో దోమల నివారణకు చేపట్టబోవు కార్యక్రమాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ వర్షాకాలం మొదలైపోయిందని కాబట్టి సీజనల్ వ్యాధులు రాకుండా దోమలు ప్రబలకుండా దీనిని దృష్టిలో ఉంచుకొని ఇటీవల తాను విధులలో చేరిన విషయాన్ని గుర్తు చేస్తూ వచ్చిన వెంటనే మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలవడం జరిగిందని వారు తనకు వర్షాకాలం వచ్చినందున చాలా జాగ్రత్తగా చూసుకోవాలి అని సూచించారన్నారు.అదేవిధంగా తాను ఇక్కడికి వచ్చిన నాటి నుండి ఇక్కడి పరిస్థితులను గమనిస్తున్నానని మున్సిపల్ చైర్ పర్సన్ మహబున్నిసా,వైస్ చైర్మన్లతో పాటుగా వర్షాకాలం వస్తునందున మన ఊరు బాగుండాలని ఉద్దేశంతో ముఖ్యంగా వ్యర్థ కాళీ బాటిల్లను ఏరి వేసే దిశగా దోమల ఆంటీ లార్వా ఆక్టివిటీని అరికట్టడం, దోమల మందు బాగా స్ప్రే చేయాల్సిన అవసరం ఉందని రాత్రి పూట ఫాగింగ్ కార్యక్రమం కూడా చేసేలా అందులో భాగంగా మున్సిపాలిటీలోని మొత్తం 20 స్ప్రేయర్లు ఉన్నాయని ఇంకా అవసరమైతే కొత్తవి కూడా కొంటామని ఫాగింగ్స్ లు ఆరు వరకు ఉన్నాయని ఐదు చిన్నవి ఒక పెద్ద స్ప్రే ఉందని వీటన్నిటి ద్వారా ప్రజలకు ఎవరికి ఇబ్బంది కలుగకుండా యాంటీ లార్వా ఆక్టివిటీని అరికట్టడం,దోమలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు కాల్వలు తీయించే కార్యక్రమం, ఫాగింగ్ చేయించడం ఒకరోజు ముందే యాక్షన్ ప్లాన్ పెట్టుకొని వాటి ద్వారానే ఆయా వార్డుల్లో క్రమ భద్దంగా రాబోతున్న విషయాన్ని ప్రజలు గమనించాలని.ప్రజలకు మా మనవి ఏమిటంటే మున్సిపల్ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినపు మీ ఇంటి కసువును మున్సిపల్ సిబ్బందికే అందించాలని. కానీ మున్సిపల్ సిబ్బంది వచ్చి పోయాక మీ ఇంటి పరిసర ప్రాంతాలలో కాలువలలో కసువును వేయరాదని కాలువలలో చెత్తను వేయడం ద్వారా కాలువలు బ్లాక్ అవుతాయని వాటి ద్వారా దోమలు ప్రబులుతాయని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని వారు కోరారు.ఒక యాక్షన్ ప్లాన్ ద్వారా ఏ రోజు ఏ వార్డులో ఎప్పుడు కార్యక్రమం ఉంటుందని సమాచారం ఆయా వార్డు కౌన్సిలర్లకు తెలియపరుస్తామని.అదేవిధంగా మీడియా పత్రికల ద్వారా కూడా సమాచారాన్ని తెలియపరుస్తామని ఈ విధంగా అన్ని వార్డులలో కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలందరూ కూడా సహకరించాలని ఈ విధంగా మున్సిపల్ అధికారులకు ప్రజలందరూ సహకరిస్తే నంద్యాల పట్టణమంతా పరిశుభ్రంగా ఉంటుందన్న విషయం ప్రజలందరూ గమనించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహబున్నిసా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి సంవత్సరం లాగే కౌన్సిలింగ్ సభ్యుల సలహాలు సూచనల మేరకు తెలియజేడం జరిగిందని వారి ఆదేశాల మేరకు ఫాగింగ్ మిషన్లు,స్ప్రే మిషన్లు ప్రజలకు వార్డులలో అందుబాటులో ఉండే విధంగా మన వార్డులలో ఎప్పుడు స్ప్రే చేస్తాము,వాటిని ఒక డేటా లాగ పెట్టడం జరుగుతుందని. అలాగే ప్రజలందరూ కూడా సిబ్బందికి సహకరించాలని మీ ఇంట్లో వేస్టేజ్ ను మున్సిపల్ చెత్త బండి వచ్చినప్పుడు మున్సిపల్ సిబ్బందికి అందించాలని మన చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉన్నదన్న విషయాన్ని గుర్తు చేశారు.ఎందుకంటే వర్షాకాల సీజన్ వ్యాధులు అధికంగా ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మనమంతా జాగ్రత్తగా ఉంటూ మన చుట్టుప్రక్కల స్థలాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి వార్డులో ఫాగింగ్ కానీ,స్ప్రేలు కానీ ఖచ్చితంగా ప్రతి వార్డులో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ (జూన్ 24):-**
వారం రోజుల పాటు జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా నందు గంజాయి మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని సిబ్బందికి తెలియజేశారు. ఈరోజు హెడ్ క్వార్టర్స్ నందు 100 మొక్కలు నాటి డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని సిబ్బందికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదిలాబాద్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపుమాపే దిశగా పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలు గంజాయి మరియు డ్రగ్స్ పై ఎలాంటి సమాచారం అయినా డయల్ హండ్రెడ్ లేదా పోలీసు సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వేషన్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం



**సిరికొండ (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిద వ రోజులలో 9,000 కోట్లను రైతు భరోసా నిధులను విడుదల చేసినందుకు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాతు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం నిరంతరం విద్యుత్, రైతు భరోసా, వంటి అనేక పథకాలను ఆవిష్కరణ చేసి రైతు ప్రభుత్వం అని అన్నారు వీడియో కన్ఫరెన్ లో సిరికొండ మండలం తహసిల్దార్ తుకారాం ,సెక్రెటరీ సూర్యప్రకాష్ , ఎం ఏ ఓ రాథోడ్. శ్రద్ధరాణి , ఏ ఈ ఓ ప్రవీణ్ కుమార్ , రమేష్ మరియు సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్ సీనియర్ నాయకులు బగునూరే.మాధవ్ పటేల్ కంచం లక్ష్మణ్ ,షేక్ ఇమామ్ , మల్లేష్ ,రైతులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం



**యాలాల జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
రైతు భరోసా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు యాలాల మండలం కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించిన ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విన్న కాంగ్రెస్ పొట్టి నాయకులు మరియు రైతులు సంబరాలను నిర్వహించారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరొకసారి రేవంత్ రెడ్డి గుర్తు చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో యానాల మండలం సంధ్య కొడుకు గ్రామ మాజీ సర్పంచ్ హనుమంతు , బీసీ సెల్ అధ్యక్షులు అమృతయ్య, మండల మాజీ అధ్యక్షుడు భీమయ్య, అక్బర్ బాబా, దేవనూర్ నందు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాజుల మన్నన్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, రైతులు తదితరులు ఉన్నారు

# దిశా కమిటీ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, 24 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం విజయవాడ కలెక్టరేట్ నందు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ ( చిన్ని ) అధ్యక్షతన జరిగిన దిశా కమిటీ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ( తాతయ్య), తిరువూరు శాసనసభ్యులు కొలికిలపాడు శ్రీనివాస్, జగ్గయ్యపేట చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కొండపల్లి చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులతో ఈ సమావేశంలో పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి. ఎన్టీఆర్ జిల్లాలో డంపింగ్ యార్డ్ లేని విధంగా ఎప్పటి కప్పుడు చెత్తను క్లియర్ చేసే విధంగా క్లస్టర్లు పనిచేస్తున్నాయి.15 రోజుల్లో మరో సమావేశంలో క్లస్టర్ల ఏర్పాటు చేసే ప్రదేశాలపై నిర్ణయం తీసుకుంటామనీ తెలిపారు. దిశా కమిటీ చైర్మన్ కి దిశ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# (దిశా) సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నేడు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన దిశా (జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ) సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు దిశా చైర్ పర్సన్ కేశినేని శివనాథ్ (చిన్ని) అధ్యక్షత వహించగా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దిశా మెంబర్ సెక్రటరీ అయిన లక్ష్మీ షా సమీక్ష సమావేశాన్ని అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి అమలును సమీక్షించడం జరిగింది.సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ముఖ్యంగా ఈ విషయాలను ప్రస్తావించారు.అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి సరఫరా మెరుగుదల, స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి ప్రణాళికలు.అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగేందుకు సంబంధిత శాఖల సమన్వయం అవసరమని ఆయన సూచించారు.ఈ సమావేశానికి జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మునిసిపల్ కమిషనర్ డి.తులసి వెంకట కృష్ణరావు కూడా హాజరై, పట్టణాభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు.జిల్లా అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల సమన్వయంతో ప్రజల సంక్షేమం దిశగా ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో అభిప్రాయపడినారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నూతన పుస్తకాలను మరియు యూనిఫాంలను అందించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**







నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండల పరిధిలోని ఫుల్ కుర్తి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఈరోజు విద్యార్థులకు నూతన పుస్తకాలను మరియు యూనిఫాంలోను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పనిచేస్తుందానీ దానికి అనుగుణంగానే పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజు విద్యార్థులకు ఓటు పుస్తకాలను మరియు యూనిఫాంలను అందిస్తున్నారని, పాఠశాల లో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారని మధ్యన భోజనం లో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోతుల సంగారెడ్డి మాజీ ఎంపీటీసీ,దిగంబర్ రెడ్డి మాజీ సర్పంచ్, వినోద్ పాటిల్,సిద్ధ రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు,రాజు మాజీ సర్పంచ్, జగదీశ్వర్ రెడ్డి, నర్సింలు, వైజనాథ్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాల వేడుకలకు నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బయలుదేరిన రైతులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్,నియోజకవర్గం,రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 9 రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా విడుదల చేసి ఇప్పటివరకు ఒక్క కోటి 49 లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన సందర్భంగా ఈరోజు హైదరాబాదులోని సచివాలయం ఆవరణలో రైతు భరోసా సంబరాల వేడుకలు నిర్వహిస్తున్న సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రైతులు సంబరాల వేడుకల్లో పాల్గొననున్నరు ఈ సందర్భంగా రైతు భరోసా సంబరాల వేడుకలకు నారాయణఖేడ్ నుండి రైతులతో కలిసి బస్సును ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిం

## సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి( సిఎంఆర్ఎఫ్ ) ద్వారా మంజూరైన 19 లక్షల 60 వేలు,71 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 71 లక్షల రూపాయల విలువగల చెక్కులను రాయికల్ పట్టణంలోని రెడ్డి సంఘం భవనంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు గన్నె రాజిరెడ్డి, రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి, కోల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ లు,సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులుకార్యకర్తలు,అధికారులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పండగ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సిరికొండ మండల తహసిల్దార్ తుకారం





**ఆదిలాబాద్ సిరికొండ ప్రజా రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం 9రోజులలో 9,000 కోట్లను రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి గారి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సిరికొండ మండలం తహసిల్దార్ తుకారాం సెక్రెటరీ సూర్యప్రకాష్, ఎం ఏ ఓ రాథోడ్. శ్రద్ధరాణి ఏఈఓ ప్రవీణ్ కుమార్ , ఎస్ ఎల్ ఐ రమేష్. మరియు సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్ "ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్" పూర్క. జంగుబాపు ,సీనియర్ నాయకులు బగునూరే.మాధవ్ పటేల్,మరియు షేక్. ఇమామ్ కంచం లక్ష్మణ్ జింక.మల్లేష్.అధికారులు రైతులు పాల్గొన్నారు.

## మండల అర్చకుల సమావేశం

### పాల్గొన్న వివిధ దేవాలయాల ప్రధాన అర్చకులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని వివిధ దేవాలయాల ప్రధాన అర్చకుల సర్వసభ్య సమావేశం స్థానిక ధూప దీప నైవేద్య అర్చక సంఘం సమావేశము శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయము జరిగిందిఈ సమావేశము లో ధూప దీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి కొండ సురేఖ లకు ధన్యవాద తీర్మాణం చేశారు అలాగే దేవాలయాలలో జరుగుతున్న నిత్య ధూపా దీపా నైవేద్యాల గురించి చర్చించారు వారి సమస్యలనుఈ సమావేశము లో సభ్యులు తమ తమ అభిప్రాయములు, సూచనలు చర్చిచుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండవరం నరసింహమూర్తి ఉపాధ్యక్షులు ఎర్రమరాజు రామకృష్ణరాజు జిల్లా కార్యదర్శి రవితేజ మరియు అర్చకులు సీతారామ చంద్రుడు జై శ్రీమన్నారాయణ ములకల చారి భరత్ శ్రీ రామారావు సత్యచార్యులు తదితరులు పాల్గొన్నారు

# అవగాహన తో క్షయ నివారణ

### పూడూరు కాలనీ పల్లె దవాఖాన లో టిబి ముక్త్ భారత్ కార్యక్రమం

**తాండూరు జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**

క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం అని, క్షయను త్వరగా గుర్తించి మందులు పూర్తిస్థాయిలో వాడితే పూర్తిగా నయం అవుతుందని పల్లె దవాఖాన డాక్టర్ రాధ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం తాండూరు పట్టణంలోని పాతతాండూరు పూడూరు కాలనీ పల్లె దవాఖాన లో టిబి వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాధా, డాక్టర్ గిరిధర్ హాజరై కాలనీ వాసులకు క్షయ వ్యాధి లక్షణాలపై ఆహ్వానం కల్పిస్తూ కండ్ల పరీక్షలు నిర్వహించారు. రక్త మూత్ర పరీక్షలతో పాటు ఎక్రే కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు అలాగే కెమెరా పరీక్షలను సేకరించారు గతంలో టీవీ సోకినవారికి తిరిగి పరీక్షలు ఆ కాలనీ



ప్రాంత మసాలా ప్రజలకు కూడా పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రాధా మరియు, గిరిధర్ మాట్లాడుతూ..క్షయ వ్యాధి పట్ల అవగాహన ఉండాలని అన్నారు.క్షయను గుర్తించి మందులు పూర్తిస్థాయిలో వాడితే పూర్తిగా నయం అవుతుందనీ తెలిపారు. ఒకనాడు క్షయ అంటే అమ్మో అని పారిపోయేవారు. ఇప్పుడు ఇలా



కాదు. ఈ వ్యాధికి అడ్డుకట్ట వేయడానికి మంచి మందులు వచ్చాయి. వైద్యుల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా వాడితే అందరిలా ఆరోగ్యంగా జీవించవచ్చు అని అన్నారు. మందులు కూడా ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ జయలక్ష్మి, వైదేవి, సంపూర్ణ ప్రతినిధులు భాగ్యలక్ష్మి,,అరుణ, హర్షవర్ధన్, ఆశ వర్కర్ యాదమ్మ, అరుణ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం బిజెపితోనే సాధ్యం

### మల్ రెడ్డిపల్లిలో బీజేపీ వికసిత్ భారత్ పై అవగాహన

**తాండూరు, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**

దేశ అభివృద్ధి ప్రజల సంక్షేమం బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ నాయకులు అన్నారు.
దేశ ప్రధానమంత్రి మోడీ పరిపాలన 11 ఏండ్ల పూర్తి చేసుకొని పాలన కొనసాగిస్తున్న నేపథ్యంలో కేంద్రం చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమం మంగళవారం తాండూరు పట్టణం మల్ రెడ్డిపల్లిలో బిజెపి నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నుబీజేపీ మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, మాజీ ఫ్లోర్ లీడర్ అంతారం లలిత, మాజీ కౌన్సిలర్ బంటారం లావణ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు
ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పై ప్రజలకు వివరించారు.కరోనా నుంచి ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం , రైతులకు ఎరువులు, 2000 పెట్టుబడి సహాయం, భేటీ పడావో బేటి బచావో, ఇలా అనేక పథకాలను ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి రాష్ట్రాలకు నిధులను పంపిస్తుందని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్చి అభివృద్ధి కార్యక్రమానలు చేపడుతుందని వివరించారు. దేశ అభివృద్ధి ప్రజల సంక్షేమం బీజేపీతోనే సాధ్యమవుతుందని, పథకాలు అందిస్తున్న తీరు అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రజల కూడా మరింతగా బిజెపి ప్రభుత్వాన్ని ఆదరించాలని అన్నారు. అనంతరం వార్డులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, వడ్డె సాయిలు, బస్వరాజ్, మహిళలు, యువకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి యుద్ధం.

### స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాల నందు విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం.

### విద్యార్థులతో కలిసి డ్రగ్స్ కు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.





**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ (జూన్ 24):-**
మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ మరియు విద్యార్థులు జిల్లా పోలీసు యంత్రాంగం తో కలిసి యుద్ధం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పిలుపునిచ్చారు. జిల్లాలో వారం రోజుల పాటు యాంటీ డ్రగ్ వీక్ నిర్వహించడం జరుగుతుందని, ఈ యాంటి డ్రగ్ వీక్ లో పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ కు వ్యతిరేకంగా వ్యాసరచన పోటీలు మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాంటీ డ్రగ్ వీక్ లో భాగంగా ఈరోజు ఉదయం స్థానిక సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ పాఠశాల నందు డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ పై కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజం మాదకద్రవ్యాల బారినపడి ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వివరించారు. డ్రగ్స్ కు మరియు గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న విద్యార్థులు డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి డ్రక్స్ ను వాడబోనని డ్రగ్స్ కు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా జిల్లా పోలీస్ యంత్రాంగానికి సమాచారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి డ్రగ్స్క వ్యతిరేకంగా ఉన్న పోస్టర్లను విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడే ఐ యామ్ ఎన్ యాంటీ డ్రగ్ సోల్జర్ అంటూ విద్యార్థులతో కలిసి ఫోటో పాయింట్ లో ఫోటోలు దిగడం జరిగింది. విద్యార్థులందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు దిగి క్యూఆర్ కోడ్ తో యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ను పొంది దానికి అనుగుణంగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ప్రణయ్ కుమార్, వన్ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బ్రాండెడ్ రైస్ పేరుతో ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని

# అమ్ముతున్న ఘరానా మోసగాళ్లు అరెస్ట్.

**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ (జూన్ 24):-**
ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యాన్ని అందిస్తున్న సమయంలో అక్రమార్కులు తమదైన శైలిలో ప్రజలను మోసం చేస్తూ వివిధ అక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు ఇరువురు వ్యాపారులు రాయితీ బియ్యాన్ని పలు బ్రాండెడ్ బియ్యం సంచులలో నింపి ప్రజలకు అధిక డబ్బుకు విక్రయిస్తూ మోసం చేస్తున్న సంఘటనలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి విశ్వసనీయ సమాచారం రాగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి తనిఖీ చేయగా శివాజీ చౌక్ నందు ఇద్దరి వ్యాపారుల దుకాణాలలో, దాదాపు 80 క్వింటాళ్ల రాయితీ బియ్యాన్ని ప్రజలకు దుకాణాలలో అమ్ముతున్నటువంటి బియ్యాన్ని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకొని ఇద్దరిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రాయితీ బియ్యం దాదాపు 326 బ్యాగుల్లో 79.30 క్వింటల్లా బియ్యం ఉంది.



**నిందితుల వివరాలు**

1) గూగుల్వర్ రాజేశ్వర్ %ం/శీ% గణపతి, రజిత కిరాణా, శివాజీ చౌక్.

2) షేక్ అయూబ్ %ం/శీ% షేక్ ఖాసిం, ఆంధ్ర కిరాణా, శివాజీ చౌక్.

3) షేక్ అస్లాం(పరారీ) , చిలుకూరి లక్ష్మీ నగర్, అదిలాబాద్.

ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రతి ఒకరిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాయితీ బియ్యాన్ని అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రాయితీ బియ్యం మార్కెట్లో చలామణి లో ఉన్న మంచి బ్రాండ్లు జైశ్రీరామ్, గోల్డెన్ సైకిల్ బ్రాండ్, సూర్య తేజ, మధురం, దీపం, గీతాంజలి, వైట్ ప్లాటినం, శ్రీ దత్త అనే పేర్లతో బ్యాగులను సృష్టించి అందులో పిడిఎస్ రైసు నింపి, మిషన్ తో సీల్ వేసి, అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నేరగాళ్లు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, ఎస్సై అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నంది బ్రాండ్ పైపులు, వాటర్ ట్యాంకుల

# తయారీదారులపై కేసు నమోదు

**నంద్యాల, జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్):** నంది గ్రూప్ సంస్థలు గత 45 సంవత్సరాలుగా "నంది" బ్రాండ్ పేరుతో నాణ్యమైన, ఉన్నతమైన నీటి పైపులు, వాటర్ ట్యాంకులు, నంది గ్రూప్ సంస్థల ఇతర ఉత్పత్తులు విజయవంతంగా ఉత్పత్తి చేస్తూ, దక్షిణాది రాష్ట్రల మార్కెట్లో వినియోగదారుల మద్దతును పొందుతున్నారు. మా కంపెనీ యొక్క నంది పేరు, నంది బొమ్మ ట్రేడ్ మార్క్ యాక్ట్ 1999 ప్రకారము, కాపీరైట్ యాక్ట్, న్యూ ఢిల్లీ, రిజిస్టర్ ఆఫీస్ నందు నమోదు చేయించారు. అయితే ఇటీవల, కొంతమంది అక్రమ వ్యాపారులు అదే నంది పేరు, నంది బొమ్మ వాడుతూ, నకిలీ పైపులు, వాటర్ ట్యాంకులు, నంది గ్రూప్ సంస్థల ఇతర ఉత్పత్తులు తక్కువ నాణ్యతతో తయారు చేసి, నంది పేరుకి ముందుగా లేక నంది పేరు తరువాత గాని ఎదో ఒక పదం జతచేసి మార్కెట్లో విక్రయిస్తున్నారని సమాచారం లభించింది. వీటిని రంగారెడ్డి జిల్లా కాచిగూడా వద్ద ఉన్న పారిశ్రామిక ప్రాంతాల్లో ప్లాట్ నెం.130, 131 నందు మాన్సి ప్లాస్టిక్స్ కంపెనీ వారు నంది ప్లస్ అను పేరుపెట్టి వాటర్ ట్యాంకులు ఉత్పత్తి చేస్తున్నట్లు సమాచారం తెలిసింది. ఈ నకిలీ నంది ప్లస్ వాటర్ ట్యాంకులను కలకత్తా ట్యూబ్ కార్పొరేషన్, షాప్ నెంబర్ 20, 21, లాల కమర్షియల్ కాంప్లెక్స్, రాణిగంజ్, హైదరాబాద్ హెూల్ సేల్ వ్యాపురాలైన ఆశిష్ అగర్వాల్ మరియు సంజయ్ మెహ్రా అనువారు విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే దీనిపై నంది గ్రూప్ వారు ఈ నెల 21వ తేదీన గాంధీ నగర్, హైదరాబాద్ పోలీసు వారికి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం నంది గ్రూప్ సంస్థల డైరెక్టర్ సుజల మాట్లాడుతూ ఈ నకిలీ ఉత్పత్తుల వలన అసలైన మా యొక్క నంది బ్రాండ్ విశ్వసనీయతకు గండిపడుతోంది. దీని వలన మా కంపెనీ యొక్క పేరు ప్రఖ్యాతలు కోల్పోవడము, మావ్యాపారానికి నష్టము కలగడమే కాకుండా, వినియోగదారులు నకిలీ ఉత్పత్తులు కొని మోసపోతున్నారు. అందువలన నకిలీ నంది పైపులు, వాటర్ ట్యాంకులు, నంది గ్రూప్ సంస్థల నకిలీ ఉత్పత్తులు తయారుచేసిన వారిపై కఠినమైన, న్యాయబద్ధమైన చర్యలు తీసుకుంటామని, మా వినియోగదారుల విశ్వాసాన్ని కాపాడేందుకు ఇది తప్పనిసరిగా చర్యగా చేయుచున్నాము. నకిలీ ఉత్పత్తులపై మా కంపెనీకి ఎవరైనా సమాచారం ఇచ్చిన వారికి, ప్రోత్సాహంగా తగిన పారితోషికం ఇవ్వబడును అని తెలియజేశారు. ఇకపై నంది గ్రూప్ కంపెనీ వారి లీగల్ టీమ్, స్థానిక పోలీసు వారి సహాయంతో కలిసి ట్రేడ్ మార్క్ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కలిగివున్న మా నంది పేరు, నంది బొమ్మ వాడుతున్న నకిలీ తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి నకిలీ ఉత్పత్తులు తయారుచేసి మా కంపెనీ యొక్క పేరు ప్రఖ్యాతలకు భంగం కలిగించి, మా వ్యాపారానికి నష్టం కలుగజేసిన బాధ్యులపై చట్ట పరంగా కఠినమైన, న్యాయబద్ధమైన చర్యలు తీసుకొంటామని తెలియజేశారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన అవుకు మోడల్‌స్కూల్ విద్యార్థులు



**అవుకు జూన్ 24 రిపబ్లిక్ న్యూస్**

అవుకు మోడల్‌స్కూల్ నుండి 4 విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపికయినట్టు మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ హేమీమా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థి రాకేష్ 583,జీవన్ 580, గౌతమ్ 575, సుప్రజ్యోత్స్న 570 మార్కులు ఉత్తీర్ణతను సాధించి 2 ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపీకైనట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మోడల్ స్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళల భద్రతకు "శక్తి" యాప్ ఓ రక్షణ కవచం..









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 24)**

జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రతకు శక్తి యాప్, శక్తి టీం వాట్సాప్ ద్వారా శక్తి టీం బృందాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కావడంతో శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలను విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం అని తెలియజేశారు. జిల్లాలోని పలు పాఠశాలలు ,జూనియర్ కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి టీమ్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు %బూూ% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

శక్తి వాట్సప్ నెంబర్... 7993485111.

మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి వాట్సప్ నెంబర్ 7993485111 ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అందుబాటులోకి తేవడం జరిగిందని తెలియజేశారు.మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.డయల్ - 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడటం వలన ఉపయోగాలు, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

# జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్

### రోడ్డు ప్రమాదాల నివారణకు,సైబర్ క్రైమ్, మోసపూరిత ఏపికే ఫైల్ గురించి అవగాహన -జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల క్రైం, జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్నిర్వహించడంతో పాటు రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్,మోసపూరిత ఏపీకే ఫైల్ గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బంది. రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా నంద్యాల జిల్లాలో రోడ్డు భద్రత పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో,లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్ గా నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. యువత ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. జాగ్రత్తే జీవితాన్ని కాపాడుతుంది." తల్లితండ్రుల పై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి పిల్లలకు రోడ్డు భద్రతపై, తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని తల్లి దండ్రులకు సూచించారు. పౌరుల రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని, నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలను బలోపేతం చేయడంలో భాగంగా వివిధ ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయబడ్డాయి. ప్రత్యేకంగా ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే, పాదచారుల సురక్షిత రాకపోకల కోసం జీబ్రా లైన్స్ స్పష్టంగా గీసి, మరింత దృష్టిని ఆకర్షించేలా రూపొందించారు.

## శక్తి యాప్, ఫోక్సో కేసులు, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలపై అవగాహన

### - మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి



**నంద్యాల క్రైం, జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మంగళవారం మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి బనగానపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని యనకండ్ల గ్రామం నందు శక్తి టీం ప్రాధాన్యత 112, 1930 సైబర్ నేరాలపై , ఫోక్సో చట్టాలపై , చైల్డ్ మ్యారేజెస్ ఈవ్ టీజింగ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగినది. అమ్మాయిలు, మహిళల సెల్ ఫోన్లలో శక్తి యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలని వారికి శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగినది. ప్రస్తుత కాలంలో సైబర్ క్రైమ్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న సమయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ ల ద్వారా వచ్చే ఏపీకే ఫైల్ లను ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేసుకోరాదని, వ్యక్తిగత సమాచారం, ఓటీపి మొదలైనవి ఎవరితోనూ పంచుకోరాదని అవగాహన కల్పించడం జరిగింది.

## శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తక్షణమే రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలి

### -జలవనరుల శాఖకు లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల జూన్ 24, (రిపబ్లిక్ న్యూస్):** ఎగువన వర్షాల కారణంగా శ్రీశైలం రిజర్వాయర్ కు నీటి ప్రవాహం మొదలై 857 అడుగులకు స్థాయికి శ్రీశైలం రిజర్వాయర్ లో కృష్ణా జలాలు చేరిన నేపథ్యంలో పోతిరెడ్డిపాడు, మల్యాల ఎత్తిపోతల పథకాల నుండి రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటి విడదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదల చేయాలని కోరుతూ జలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్, కర్నూలు వారికి మంగళవారం మెయిల్ ద్వారా బొజ్జా లేఖను పంపారు. ఈ సందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి బొజ్జా మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు భద్రతకు సంబంధించిన అంశాలను సరి చేసేంతవరకు భారీ వరదలను నుండి శ్రీశైలం ప్రాజెక్టును రక్షించుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. వరదలు వచ్చిన వెంటనే గేట్లు ఎత్తి శ్రీశైలం రిజర్వాయర్ నుండి నీటిని సముద్రానికి పారబోసిన సందర్భాలు చాలా ఉన్నాయనీ.. దిగువకు నీరు తరలిపోయిన తర్వాత రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి నీరు పొందడం గగనం అవుతోందన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ ను వరదల నుండి రక్షించడానికి, రాయలసీమ తాగు సాగునీటి అవసరాలను తీర్చడానికి, రాయలసీమ హక్కులను కాపాడుకోవడానికి తక్షణమే పోతిరెడ్డిపాడు నుండి మల్యాల ఎత్తిపోతల పథకం నుండి రాయలసీమలోని వివిధ రిజర్వాయర్లకు, ప్రాజెక్టులకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం రుతుపవనాలు రాయలసీమలో ప్రత్యేకమైన పరిస్థితులను కల్పించాయనీ సాధారణంగా రావలసిన రుతుపవనాల కంటే సుమారు 15 రోజులు ముందుగా రాయలసీమలో రుతుపవనాలు ప్రవేశించడంతో మంచి వర్షాలు రాయలసీమలో విస్తారంగా కురిసాయి. ఈ సంవత్సరం వర్షాలు కూడా అధికంగా ఉంటాయన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో ప్రధానంగా కేసీ కెనాల్, తెలుగు గంగ, ఎస్ ఆర్ బి సి ఆయకట్టు కింద ఒక లక్ష ఎకరాలకు పైగా పొలాలలో మొక్కజొన్న, సోయాబీన్, మినుము తదితర ఆరుతడి పంటలను రైతులు సాగు చేశారన్నారు. వాతావరణ శాఖ అంచనాలకు విరుద్ధంగా రుతుపవనాల గమనం మందగించడంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బొజ్జా ప్రభుత్వాన్ని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు భద్రత, రాయలసీమ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే శ్రీశైలం రిజర్వాయర్ నుండి రాయలసీమలోని వివిధ రిజర్వాయర్లకు, ప్రాజెక్టులకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, వై.యన్.రెడ్డి, న్యాయవాది సయ్యద్ అసదుల్లా, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ పర్వేజ్, కొమ్మా శ్రీహరి, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియను పటిష్టం చేయడంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకం

### - తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి

### - జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



**నంద్యాల , జూన్, 24 , రిపబ్లిక్ న్యూస్:-**

జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పటిష్టం చేయడంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలోని మృతులు, మార్పులు, చేర్పులను బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలకు సంబంధించి సమావేశంలో చర్చించారు.అనంతరం సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ... గత సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేసిన హెూమ్ ఓటింగ్ శాతాన్ని ఇంకా పెద్ద ఎత్తున అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే పోస్టల్ బ్యాలెట్ లో గెజిటెడ్ అధికారి సంతకం, జిల్లాలో గిరిజనలు, చెంచు జనాభా ఎక్కువగా ప్రాంతాల్లో వారికి ఓటింగ్ పై చైతన్యం కల్పించడం, మృతులు, డూప్లికేట్ ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ పేర్కొన్నారుఈ సమావేశంలో ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ జయ ప్రసాద్, ఇంచార్జి ఎట సుభాకర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, టిడిపి పార్టీ ప్రతినిధి కె.శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్య పట్ల ఆసక్తి ఉన్న వారికి ఓపెన్ స్కూల్ చక్కని సువర్ణ అవకాశం

### - పది మరియు ఇంటర్మీడియట్ కోర్సులకు జూలై 30వ తేది వరకు ఆన్లైన్ దరఖాస్తుకు అవకాశం

### - ఆలస్య రుసుముతో ఆగస్టు 1 నుండి 15 వరకు దరఖాస్తు చేయవచ్చు - జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్






**నంద్యాల, జూన్, 24, రిపబ్లిక్ న్యూస్:-**

విద్య పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యావంతులు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానంలో 10 మరియు ఇంటర్మీడియట్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ విద్యాపీఠం జారీ చేసే సర్టిఫికెట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందియుండి, ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలు పొందుటకు అర్హత కలిగి ఉంటుందన్నారు. పది మరియు ఇంటర్మీడియట్ దూరవిద్య నిమిత్తం ఈనెల 12 నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారని... జూలై 30 చివరి తేదీలోగా **https://apopenschool.ap.gov.in** సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఆలస్య రుసుము రూ.200/- లతో ఆగస్టు 1 నుండి 15వ తేది వరకు కూడా ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించవచ్చునన్నారు. పదవ తరగతిలో నమోదు చేసుకోవడానికి ఎటువంటి విద్యార్హత అవసరం లేదని 14సం.లు పైబడి చదవడం, వ్రాయడం వస్తే సరిపోతుందన్నారు. ఇంటర్మీడియట్ కు మాత్రం పదవ తరగతి పాస్లేదా ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు కలిపి ఒకే సారి పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు జిల్లాలోని వివిధ మండలాల్లో 25 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు అన్ని పోటీ పరీక్షలు వ్రాయడానికి అర్హులని తెలిపారు. రెగ్యులర్ విధానంలో పాఠశాల, కళాశాలకు వెళ్లడానికి ఇబ్బంది పడేవారు సెలవు రోజుల్లో, ఆదివారాల తరగతులు నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షలు వ్రాసే అవకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు, మైనార్టీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు రాయితీ పొందే అవకాశం ఉందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి ఇదొక సువర్ణ అవకాశం అని ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పోలీసు శాఖ, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తహశీల్దార్లు, విఆర్ఓలు, మెప్మా, డిఆర్డిఎ, ఐసిడిఎస్, డ్వామా, వైద్య శాఖలు క్రింద స్థాయి సిబ్బందితో పాటు విద్య పట్ల ఉత్సుకత ఉన్న వారికి అవగాహన కల్పించాలన్నారు. వయోజన విద్యా శాఖ వాలంటీర్ల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్ల వద్ద ఓపెన్ స్కూల్ కు సంబంధించి బ్యానర్స్, పోస్టర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు డిఆర్ఓ సూచించారు. అదే విధంగా అన్ని అసంఘటిత రంగ కార్మికులు మరియు వారి కుటుంబాలతో కలిసి నమోదును ప్రోత్సహించాలని కార్మిక శాఖ అధికారిని, పాఠశాలలో డ్రాపౌట్‌లను గుర్తించి, వారిని ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల వైపు ప్రోత్సహించేలా పాఠశాల యాజమాన్యం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లతో అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష అధికారులు సమన్వయం చేసుకోవాలని డిఆర్వో పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఈఓ జనార్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం

**యాలాల జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**





రైతు భరోసా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు యాలాల మండలం కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించిన ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విన్న కాంగ్రెస్ పొట్టి నాయకులు మరియు రైతులు సంబరాలను నిర్వహించారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరొకసారి రేవంత్ రెడ్డి గుర్తు చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సంగేమ్ ఖుర్దుగ్రామ మాజీ సర్పంచ్ హనుమంతు గ్రామ మాజీ సర్పంచ్ హనుమంతు , బీసీ సెల్ అధ్యక్షులు అమృతయ్య, మండల మాజీ అధ్యక్షుడు భీమయ్య, అక్బర్ బాబా, దేవనూర్ నందు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాజుల మన్నన్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, రైతులు తదితరులు ఉన్నారు

# ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**(రిపబ్లిక్ న్యూస్) ధర్మపురి, జూన్ 24:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ లో రైతులకు తొమ్మిది రోజుల్లో నే తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల కేంద్రంలో మండలంలోని రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుండాటి జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు జగదీశ్వర్ రెడ్డి, మురళి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ రావు, ఏఎంసీ డైరెక్టర్, ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, లింగయ్య, హరీష్, ప్రవీణ్ చంద్రమౌళి, శ్రీనివాస్ నాయకులు సత్యం, రంగు తిరుపతి గౌడ్, వడ్కాపురం రవి, బోరకుంట రాజయ్య, భూమయ్య, లక్ష్మణ్, దావుల శశి , నక్క యాదగిరి పర్వతి సాయి గౌడ్,సింగతి వెంకట స్వామి, ప్రసాద్, సురేష్ తిరుపతి రెడ్డి, రాకేష్ తది తరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంమానూర్ మండల పరిధిలో పులకుర్తి ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజురూ అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు.





మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు,

? ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పోతుల సంగారెడ్డి మాజీ ఎంపీటీసీ, దిగంబర్ రెడ్డి మాజీ సర్పంచ్, సిద్ధారెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు,రాజు మాజీ సర్పంచ్,వైజనాథ్ మాజీ సర్పంచ్,సంగా రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, యం.మహిపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,నర్సింలు, అమర్నాథ్,సలాం సబ్,మాలిక్,జవీద్,ఇల్టెం దత్తు, రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న అడిషనల్ ఎస్పీ కి ఆత్మీయ వీడ్కోలు

## - అడిషనల్ ఎస్పీ బీమ్ రావును సన్మానించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24( రిపబ్లిక్ న్యూస్)**

పోలీసు బదిలీలో భాగంగా జగిత్యాల అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించిన భీమ్ రావు కరీంనగర్ కమిషనరేట్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగిత్యాలలో భీమ్ రావు సేవలు అభినంద నీయమని, ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందించిన వారికి గుర్తింపునిస్తారానేదానికి భీమ్ రావు ఆదర్శనీయమన్నారు. జిల్లాలో జరిగిన ఎమ్మెల్యే, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు గ్రూప్ 1,2,3,4 లతోపాటు ఏదేని ప్రభుత్వ పోటీ పరీక్షల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు పటిష్టంగా అమలుపరచాడని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ అనేది సర్వసాధారణమని, ఎక్కడ పని చేసిన



అంకిత భావంతో విధులు నిర్వహించిన వారికి గుర్తింపు తప్పకుండా లభిస్తుందని వెల్లడించారు. అనంతరం భీమ్ రావు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో గత 22 నెలలుగా సంతృప్తిగా విధులు నిర్వహించానని, జిల్లా ఎస్పీ తో పాటు, పోలీసు అధికారులంతా తనకు సహకరించారని, వీరి సేవలు మరువలేని వని, జగిత్యాల జిల్లాలో



సమర్థవంతంగా విధులు నిర్వహించి మదుర స్మృతులతో బదిలీపై వెళుతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, రాములు, రిజర్వ్ డ్ ఎస్సై లు వేణు, సైదులు, కిరణ్ కుమార్, కరుణాకర్, ఆరిఫ్ అలీ ఖాన్,శ్రీనివాస్, శ్రీధర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# “డ్రోన్ టెక్నాలజీపై ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు”

## ఐ ఐ టి -డిఎం కర్నూలుతో కలిసి క్లస్టర్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది





**కర్నూలు ప్రతినిధి జూన్ 24(రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలులోని క్లస్టర్ విశ్వవిద్యాలయం 29-06-2025 వరకు ఐ ఐ టి -డిఎం క్లస్టర్ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు డ్రోన్ టెక్నాలజీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని భారత ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేసింది,%NIT% వరంగల్ యొక్క %E&ICT% అకాడమీ మంజూరు చేసింది. క్లస్టర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి పోషకుడిగా హాజరయ్యారు. డ్రోన్ హబ్ త్వరలో కర్నూలులో పనిచేయబోతున్నందున, విద్యార్థులను ఉద్యోగానికి సిద్ధం చేయడానికి ఈ కొత్త టెక్నాలజీని నేర్చుకునే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధ్యాపక సభ్యులను ప్రోత్సహించారు. ప్రాజెక్ట్ పరిశోధకుడు డాక్టర్ కె. కృష్ణ నాయక్ ఈ %FDP% సమయంలో %IIIT-DMK% నుండి రిసోర్స్ పర్సన్స్ ఫ్యాకల్టీ సభ్యులకు డ్రోన్ తయారీలో శిక్షణ ఇస్తారని, డ్రోన్ల ఎగురవేయడం కూడా శిక్షణ ఇస్తారని తెలియజేశారు. ప్రస్తుత రోజుల్లో డ్రోన్లు వ్యవసాయం నుండి యుద్ధం వరకు దేశ సైన్యం అవసరం వరకు వివిధ రంగాలలో అనువర్తనాన్ని కలిగి ఉన్నాయని సహ ప్రధాన పరిశోధకుడు ఎం. నరేష్ బాబు చెప్పారు. క్లస్టర్ విశ్వవిద్యాలయం నుండి సమన్వయకర్త డాక్టర్ ఎం. పద్మావతి, %IIIT-DMK% నుండి సమన్వయకర్త కె.వి. ఈశ్వర మూర్తి డ్రోన్ టెక్నాలజీపై ఈ %FDP%కి హాజరు కావడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

# మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో విద్యార్థులు ముందుండాలి

## - ధర్మపురి సిఐ ఎ. రాం నర్సింహారెడ్డి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 24( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ .రాం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి , మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు పాఠశాలతో పాటుగా, తమ ఇంటి సమీపంలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి , ట్రైని ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మ కంటి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం , పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## త్వరలో ముఖ్యమంత్రితో ముస్లిం సంఘాల సమావేశం

## టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు మరియు పార్టీ పొలిటికల్ సెక్రటరీ దశరథ జనార్ధన్.

**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికీ ముస్లింల పక్షపాతి అని త్వరలో ముఖ్యమంత్రితో ముస్లిం సంఘాల సమావేశానికి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు ఆ పార్టీ పొలిటికల్ సెక్రటరీ తొండేపు దశరథ జనార్ధన్. మంగళవారం నాడు రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ కో-కన్వీనర్ అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో దశరథ జనార్ధన్ ను అహలే సున్నతుల్ జమాత్ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లింలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి అండగా నిలిచారని, ఎప్పటికీ ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, గత ఎన్నికలలో బిజెపితో





జత కట్టినప్పటికీ నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో ముస్లింలు ఆయనకు అండగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమంలో దూసుకెళుతుందని. త్వరలో ముఖ్యమంత్రిని కలిసి, సమస్యలు వివరించి, కృతజ్ఞతలు తెలిపే విధంగా అవకాశం కల్పించాలని దశరథ జనార్ధన్ ను కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం సభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దశరథ జనార్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికీ ముస్లింల పక్షపాతి అని, ముస్లింల సంక్షేమం కోసం, వారి అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ముస్లింల సమస్యలు తెలిపేందుకు త్వరలో ముఖ్యమంత్రితో సమావేశం అవకాశం కల్పిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం నాయకులు ఫారుక్ షబ్లీ, అహలే సున్నతుల్ జమాత్ పెద్దలు అప్సరజమా, ఫహీంఅక్తర్, ఇంతిఖాబ్, ఇతరులు పాల్గొన్నారు.

# వికలాంగుల, వృద్ధుల ప్రత్యేక శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

## -సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి.





**నంద్యాల , జూన్ 24( రిపబ్లిక్ న్యూస్ )**

దివ్యాంగులు, వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు, సాయపరికరాలు ఉచితంగా అందించేందుకు నంద్యాల జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఏ డి ఐ పి పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో,జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ శిబిరాలు ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయని అర్హత గల దివ్యాంగులు, వృద్ధులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రత్యేక శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని నరహరి విశ్వనాథ్ రెడ్డి కోరారు.

# ఈ కాంగ్రెస్ నాయకులకు అధికారము డబ్బుల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి పైన లేదు

## -మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద మండలం కారాముంగి గ్రామానికి వెళ్లవలసిన ప్రధాన రోడ్డు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శాంక్షన్ చేయించి, టెండర్లు చేసిన కానీ ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న దాని పనులు ప్రారంభించక ఆ రోడ్డు గుంతలు పడి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే దాన్ని పట్టించుకోకుండా మాకు ఎక్కడ డబ్బులు వస్తాయి మేము ఎలా సంపాదించుకోవాలని దాని మీద దృష్టి సాధించి నియోజకవర్గం లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాటిని తీర్చలేక పోవడం చాలా బాధాకరంగా ఉంది.ఎమ్మెల్యే అభివృద్ధిని పక్కనపెట్టి డబ్బులు వసూల్లే దేయంగా పనిచేస్తున్నారని.మీరు పరిపాలనలో విఫలమయ్యారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.మీరు ఎలాగో కొత్త పనులు అయితే తీసుకోరారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. శాంక్షన్ చేయించి టెండర్ చేసిన పనులన్న చేసి మా గ్రామానికి రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారికి డిమాండ్ చేస్తున్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున అకౌంట్లో జమ చేసిన సందర్భంగా ఈరోజుకి రైతు భరోసా మొత్తం నిధుల పంపిణీ పూర్తయిన సందర్భంగా రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ,రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తిచేసినసందర్భంగా,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి అధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ గారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి,టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఆఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి 108 కోట్ల





రూపాయలను రైతు భరోసా పథకం కింద రైతులందరికీ వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ??ఇది ఇందిరమ్మ రాజ్యం అని,ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు.. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని,మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు.. ??ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ??ఇప్పటికైనా మా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి దురుద్దేశంతో చేసే విమర్శలు మానుకోవాలని రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హితము పలికారు.. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని,అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు.. రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో వారితో పాటు నిజాంపేట్ మండల రైతులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆందోలు పాలిటెక్నిక్ కళాశాల అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గంఆందోలు మండలం సంగుపేట గ్రామంలోని వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ప్రావిణ్య మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో తరగతి గదులు హాస్టల్ రూమ్ లను పరిశీలించారు.విద్యార్థినిలతో మాట్లాడి బోధన జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, కళాశాల ప్రిన్సిపల్ ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా లో 27న ఏఐటీయూసీ జిల్లా మహాసభ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణంలోఏఐటీయుసీ జిల్లా మహాసభల కరపత్రాలను సంగారెడ్డిలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్ లో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సంగారెడ్డి జిల్లా సీఐటీయు ఉపాధ్యక్షుడిగా మాణిక్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణంలోసీఐటీయు జిల్లా ఉపాధ్యక్షునిగా సంగారెడ్డికి చెందిన మాణిక్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మల్లేశం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మాణిక్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పోరాటాలు చేస్తానని చెప్పారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాకలెక్టర్ కు 'అసైన్డ్ భూములపై రైతులకు సర్వ హక్కులు కల్పించాలి'విజ్ఞప్తి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోఅసైన్ భూములు కలిగి ఉన్న రైతులకు సర్వ హక్కులు కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ రహీం కోరారు. ఈమేరకు జిల్లా కమిటీ, వివిధ మండలాల హ్యూమన్ రైట్స్ సభ్యులతో కలిసి మంగళవారం సంగారెడ్డిలో కలెక్టర్ ప్రావీణ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు %రూ% చట్టం రద్దు చేసి అసైన్ భూములకు హక్కులు కల్పించాలని కోరారు. ఇందులో నాయకులు పండరి, గౌస్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్లారెడ్డి పట్టణంలో

## కొత్తగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను ఘనంగా ప్రారంభించరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఎల్లారెడ్డి జూన్ 25 రిపబ్లిక్ న్యూస్**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎల్లారెడ్డి పట్టణం నందు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషితో నిర్మించిన బస్ స్టాండ్ ను రవాణా %రూ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎల్లారెడ్డి ప్రజల సాక్షిగా ఎల్లారెడ్డి పట్టణంలో కొత్తగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ఘనంగా ప్రారంభించబడింది.ఈ ఆధునిక బస్టాండ్ ఆర్టీసీ విభాగానికి చెందిన 1 ఎకరా భూమిలో రూ. 5.00 కోట్ల వ్యయంతో నిర్మించబడింది. ప్రాజెక్ట్‌లో ముఖ్యంగా బస్టాండ్ ప్రధాన భవనం, సీసీ రోడ్లు మరియు బస్ బేస్, వాటర్ సంప్, టాయిలెట్లు, సెప్టిక్ ట్యాంక్‌లు, కంపౌండ్ వాల్, హైమాస్ట్ లైట్లు మరియు ఎలక్ట్రిఫికేషన్ వంటి అత్యాధునిక సదుపాయాలు కలిపించడంజరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ ముందుగా ఎల్లారెడ్డి ప్రజల తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు, ఈ బస్టాండ్ ప్రజలకు రాబోయే 40–50 సంవత్సరాల పాటు సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా రూపొందించబడింది. ఇది ఎల్లారెడ్డి నియోజకవర్గం, జిల్లాలోని 10 మండలాలకు కేంద్ర బిందువుగా మారి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు విద్య, ఉపాధి, వైద్యం, మార్కెట్ అవసరాలకు విశ్వసనీయ రవాణా సౌకర్యం అందించనుంది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రజా సంక్షేమం సజీవంగా



ప్రతిబింబించబడుతుంది. ఈ గొప్ప కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అన్ని అధికారులు, సంబంధిత సంస్థలకు ఎమ్మెల్యే గారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు,ఎల్లారెడ్డి పరిధిలోని మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జూన్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, విభజిత ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ సంస్కరణలు తెచ్చి కోతలు లేకుండా నిరంతరంగా విద్యుత్ అందించిన ఘనత చంద్రబాబుది. అయితే నేడు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేవిధంగా కంచికచర్ల విద్యుత్ శాఖ ఉన్నతాధికారి తీరుతో ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం, రైతులు. ఈయన పనితీరు పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం చేస్తున్న ప్రజలు. గతంలో గొట్టుముక్కల గ్రామంలో సరైన సమయానికి విద్యుత్ సరఫరా చేయకపోవడంతో నీరు అందక 200 కు పైగా ఎకరాలు జొన్న పంట నష్టం వాటిల్లింది. గత తేదేపా హయంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ కోత ఉంటే ఒకరోజు ముందుగా చరవాణి కి సంక్షిప్త సమాచారం అందేది నేడు కనీస సమాచారం లేకుండా చిన్న చినుకు పడకుండానే గంటల తరబడి కరెంటు కోత విధించడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వ్యాపారస్తులు, రైతులు, సామాన్య ప్రజలు అధికార పార్టీ నాయకుల మాటకు కనీసం విలువ ఇవ్వడం లేదు సరికదా స్వర్గీయ రమణ వర్ధంతి రోజు మండల పరిషత్ కార్యాలయంలో రమణ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నారు అని ముందుగానే సమాచారం ఇచ్చినా ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య , మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు నియోజకవర్గ నాయకులు వచ్చే సమయానికి విద్యుత్ కోత విధించి మైక్ లేకుండా సమావేశం నిర్వహించే విధంగా చేసిన ఘనత సదరు అధికారిది. అధికారపార్టీ నాయకుల మాటకు విలువ లేకపోతే ఇక సామాన్య ప్రజల మాటకు ఏం విలువ ఉంటుంది. మండల విద్యుత్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి ఇతని తీరు వివాదాస్పదంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. అంతే కాక హై ఓల్టేజ సమస్యతో గృహాల్లో ఏసీ లు కాలిపోవడం జరిగింది ఈ విషయంలో వందల సంఖ్యలో ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ కనీస స్పందన లేదు కొత్తగా ఊరికి దూరంగా నిర్మించుకున్న ఇళ్లకు విద్యుత్ మీటర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వందల మంది దరఖాస్తులు చెత్తబుట్టలో వేసిన ఘనత ఈ అధికారిది. నూతన ట్రాన్స్ఫార్మర్ లు కోసం దరఖాస్తు చేసుకున్న వారు రెండు నెలలు దాటినా ఎదురు చూపులు చూస్తున్నారు సదరు అధికారి మీద చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇకనైనా ప్రస్తుత ఇంచార్జి నందిగామ విద్యుత్ అధికారి గా విధులు నిర్వహిస్తుండడం గమనార్హం.

